News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :255 | ఖమ్మం | బుధవారం, అక్టోబర్ 30, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## 328 కేంద్రాల్లో పత్తిని కేంద్రమే కొనుగోలు చేయాలి

- ఆ దిశగా సెంట్రల్‌మినిస్టర్లు కృషి చేయండి
- రైతులను ఇబ్బందికి గురి చేస్తే కఠిన చర్యలు
- ఆయిల్‌పామ్‌సాగుపై దృష్టి పెట్టండి
- మంచి లాభాలు వస్తాయ్
- హుస్నాబాద్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



రాష్ట్రంలో 328 కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు చేసే విధంగా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులను తరుగు, తేమ పేరిట ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సీజన్ నుంచి సన్న వడ్లకు రూ. 500 బోనస్‌ను ప్రభుత్వం ఇస్తుందన్నారు. తూకం పేరిట రైతులను మోసం చేసే వ్యాపారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. డిసెంబర్‌నెలాలోపు రూ. 2 లక్షల రుణమాఫీ అర్హులైన రైతులు అందిస్తామన్నారు. రూ 2లక్షలు పైన ఉన్న రైతుల కోసం కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా రైతులు ఇబ్బంది లేకుండా పత్తి, ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆయిల్ పామ్ తోటల పెంపకం పై రైతులు దృష్టి పెట్టాలని

వివరాలు 2లో..

**వాళ్ల దుష్ప్రచారంతో మేలే జరిగింది**

హైడ్రా వల్ల ఆదాయం తగ్గిపోయిందనేది దుష్ప్రచారం. వరంగల్, కరీంనగర్‌లో హైడ్రా లేదు కదా. దేశమంతటా రెవెన్యూపై కొంత ప్రభావం ఉంది. హైదరాబాద్ నాశనమైపోయిందంటూ కేటీఆర్ చేసిన ప్రచారం వల్ల కూడా రిజిస్ట్రేషన్లు కొంత తగ్గాయి. అయినా హైడ్రా, మూసీ అంశాలపై వాళ్లు చేసిన దుష్ప్రచారం మాకు మేలే చేసింది. మేం చేస్తున్నది మంచి పని అని దేశమంతటా తెలిసింది. నల్గొండ జిల్లాలో మూసీ పునరుద్ధరణ కోసం ప్రజలు ఆందోళన చేస్తున్నారు. విపక్షాలు ఇలాగే చేస్తే మూసీ ప్రాంత ప్రజలు వారిని దగ్గరకు కూడా రానీయరు. మూసీ మురికి వల్ల ఎంత నష్టం జరుగుతోందో వారికి తెలుసు. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. మీరు కూడా రండి వాస్తవాలేంటో చూద్దాం.



# మూసీ పునరుజ్జీవం.. ఫస్ట్‌ఫేజ్ 21 కి.మీ

## నెల రోజుల్లో డిజైన్లు పూర్తి

- మూసీపై ముందుకే
- ఇలాగే వదిలేస్తే దయనీయంగా మారుతుంది..
- పునరుజ్జీవం పూర్తయితే ఆర్థికాభివృద్ధి
- మరో నగరాన్ని సృష్టించినట్లవుతుంది..
- విపక్షాలకు విజన్ ఉంటే చెప్పమనండి.. చర్చిస్తాం
- మొదటి దశలో బాపూఘాట్ నుంచి ఎగువకు అభివృద్ధి
- మూడు నెలల్లోనే డీపీఆర్ సిద్ధం
- గోదావరి నీటి మళ్లింపు పనులకు వచ్చే నెలలో టెండర్లు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

మూసీలో ఇంటింటి సర్వే చేయించాం. ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి ఆరునెలలు పూర్తిగా ఈ పనిలోనే నిమగ్నమయ్యారు. తర్వాతే ఆమెను జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా నియమించాం. ఏ పనిని ఏ అధికారితో ఎప్పుడు చేయించుకోవాలన్నది ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ఎవరి వర్కింగ్ స్టైల్ వారిది. కొందరు రామ్‌గోపాల్‌వర్మలా ఉంటారు, కొందరు రాజమౌళిలా ఉంటారు. సినిమా విడుదలయ్యే వరకు రాజమౌళి హడావుడి చేయరు.. విడుదలయ్యాక అది ఎంత గొప్పగా ఉందో తెలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు డ్రగ్స్ టెస్ట్ చేయాలె

- డ్రగ్స్ బయటపడ్డ ప్రతిసారి వాళ్లు మాట్లాడుతుండ్రు
- కేటీఆర్ కు అసలు బినామీ విజయ్ మద్దూరి
- కేసీఆర్ డీజీపీకి ఫోన్ చేసి ఇబ్బంది పెడ్తుండు

వివరాలు 2లో..

## వాయుకాలుష్యం పెరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

హెూంమంత్రికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచన



అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతలు, దీపావళి నేపథ్యం లో ముందస్తు భద్రతా ఏర్పాట్లపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో హెూంమంత్రి అనిత మంగళవారం సమావేశమై చర్చించారు. 185 అగ్నిమాపక స్టేషన్లలో సిబ్బంది ఎక్కడ ప్రమాదం

వివరాలు 2లో..

## ఏపీని అగ్రగామిగా తీర్చిదిద్దుదాం రండి

- దిగ్గజ సంస్థలు మైక్రోసాఫ్ట్, యాపిల్, అడోబ్‌లకు లోకేశ్ ఆహ్వానం
- సత్య నాదెళ్ల, ప్రియా బాలసుబ్రహ్మణ్యం, శంతను నారాయణ్ సానుకూల స్పందన
- అమరావతిని ఏఐ రాజధానిగా చేయడమే లక్ష్యమన్న మంత్రి



అమరావతిని కృత్రిమ మేధ (ఏఐ) రాజధానిగా చేయడమే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రాజధాని అమరావతిలో ఏఐ విశ్వవిద్యాల యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న మంత్రి లోకేశ్.. మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, యాపిల్ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా

వివరాలు 2లో..

## ఉపాధ్యాయులతో కులగణన

### రోజూ పాఠశాల వేళల తర్వాత సర్వే: భట్టి



రాష్ట్రంలో వచ్చే నెల 6 నుంచి నిర్వహించే సామాజిక, ఆర్థిక, కులగణన సర్వేకు ఉపాధ్యాయులను గణకులుగా వినియోగించుకోవాలని ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్క కలెక్టర్లను ఆదేశించారు. పాఠశాల వేళల తర్వాత ఒక్కో ఉపాధ్యాయుడు రోజూ 5 నుంచి 7 ఇళ్లను సందర్శించి వివరాలు సేకరించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని స్పష్టంచేశారు. ఈ సేవలకుగానూ ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. మంగళవారం ఆయన ఖమ్మం జిల్లా మధిర నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వివిధ జిల్లా కేంద్రాల

వివరాలు 2లో..

## ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించిన జగన్

- ఇడుపులపాయ వచ్చిన జగన్
- ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు
- పులివెందులలో మూడ్రోజుల పాటు ఉండనున్న మాజీ సీఎం



వివరాలు 2లో..

## చేనేత కార్మికులకు అండగా నిలువాలి



చేనేత కార్మికులకు అందరూ అండగా నిలువాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నా రు. సచివాలయంలో చేనేత, జౌళి శాఖలపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించా రు. వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఇప్పటి వరకు టీజీసీవో కి వచ్చిన ఆర్డర్లు.. వాటి పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక ప్రభుత్వ శాఖలకు, కార్పొరేషన్లకు, ఇతర ప్రభుత్వ రంగ

వివరాలు 2లో..

## ఏపీలో 54 కరవు మండలాలు.. జాబితా విడుదల చేసిన ప్రభుత్వం!

- 2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కరవు మండలాల జాబితా విడుదల
- ఐదు జిల్లాల్లోని 54 మండలాలను కరవు ప్రభావిత మండలాలుగా గుర్తింపు
- అనంతపురం, అన్నమయ్య, కర్నూలు, సత్యసాయి, చిత్తూరు జిల్లాలో కరవు మండలాలు



2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఏపీ సర్కార్ తాజాగా కరవు మండలాల జాబితాను విడుదల చేసింది. ఐదు జిల్లాల్లోని 54 మండలాలను కరవు ప్రభావిత మండలాలుగా గుర్తించింది. వీటిని నోటిఫై చేస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా ఆదేశాలు

వివరాలు 2లో..

## రూ.50 కోట్లు దారి మళ్లాయ్..! మళ్లీ తెరపైకి ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారం



ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారం మరోమారు తెరపైకి వచ్చింది. ఈ కేసులో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఫోన్లో ఇచ్చిన ఆదేశాల మేరకు హెచ్ ఎండీఏ రూ.55 కోట్లను విదేశీ సంస్థకు బదిలీ చేయడం గమనార్హం. ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు ఏసీబీకి ఫిర్యాదు చేశారు. విచారణకు అనుమతించాలని కోరుతూ ఏసీబీ ప్రభుత్వానికి లేఖ రాసింది. పోటీల

వివరాలు 2లో..

## పేర్లు డైరీలో రాసి పెడ్తున్నం

### పోలీసులకు హరీష్ రావు వార్నింగ్



ప్రభుత్వ అండతో అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీ సులు లిమిట్ దాటి వ్యవహరిస్తున్నారు. వారి పేర్లు డైరీల్లో రాసిపెడు తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మాపై అక్రమ కేసులు పెడితే భయపడేది లేదన్నారు. వనపర్తిలో రైతు ప్రజా నిరసన సదస్సుకు హాజరై హరీశ్‌రావు మాట్లాడారు..

వివరాలు 2లో..

# మూసీ పునరుజ్జీవం...
# ఫస్ట్ ఫేజ్ 21 కి.మీ..

మూసీ సరిహద్దులు ఎక్కడివరకు అన్నది నిర్ణయిస్తేనే కదా డిజైన్, డ్రాయింగ్, డీపీఆర్ తయారు చేసేది.. ఫలానా ప్రాంతంలో ఓ కాంప్లెక్స్, పార్కు వస్తాయనుకున్నాక.. తర్వాత వీలు కాకుంటే మొత్తం లక్ష్యమే దెబ్బతింటుంది కదా. ఎంత స్థలం ఉందో తెలిస్తే.. ఎలాంటి భవనం కట్టాలో, ఎంత విస్తీర్ణంలో కట్టాలో డిజైన్ చేసుకుంటాం. నేను 80 వేల పుస్తకాలు చదవలేదు. కాళేశ్వరంలో అన్నీ మీరే చెప్పి చేయించినట్లుగా.. నాకు అంత అనుభవం, పరిజ్ఞానం లేవు. అందుకే అంతర్జాతీయంగా అనుభవం ఉన్న సంస్థలతో కన్సార్షియం ఏర్పాటు చేసి కాన్సెప్ట్ తయారు చేయిస్తున్నా 'మూసీని ఇలాగే వదిలేస్తే ఏమీ మిగలదు. హైదరాబాద్ పరిస్థితి దయనీయంగా మారుతుంది. 55 కి.మీ. మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుత నగరంగా మారుతుంది. ఆర్థికంగా చాలా అభివృద్ధి చెందుతుంది. దక్షిణ కొరియా రాజధాని సియోల్ వంటి నగరాలకు దీటుగా తయారవుతుంది. మూసీ అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదు. ఎలాంటి రాజీ లేదు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సియోల్‌లో చుంగేచాన్ పునరుద్ధరణ, హాన్ రివర్ ఫ్రంట్ అభివృద్ధిని పరిశీలించి వచ్చిన మీడియా ప్రతినిధులతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. మూసీ పునరుద్ధరణపై తన అభిప్రాయాలను వివరించారు. ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. 'మూసీలో మొదట బాపూఘాట్ నుంచి ఎగువకు 21 కిలోమీటర్ల మేర ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తాం. నేను ఏదైనా ప్రారంభించే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తా. అందరి అభిప్రాయాలు విని.. మొదలుపెట్టాక, ఆపబోను. విపక్షాలకు దీనిపై విజన్ ఉంటే ఆ డాక్యుమెంట్‌ను ఇమ్మని కోరుతున్నా. నాతో మాట్లాడవద్దనుకుంటే ఉప ముఖ్యమంత్రి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. ఇలా ఎవరికైనా విజన్ డాక్యుమెంట్ ఇవ్వండి. త్వరలోనే అఖిలపక్షం లేదా అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చిస్తాం. కేసీఆర్‌ను గద్దె దింపి, ముఖ్యమంత్రి కావాలనుకున్నాను, అయ్యాను. ఇంతకంటే నాకు కావాల్సిందేమీ లేదు.. నా పూర్తి సమయాన్ని, శక్తి సామర్థ్యాలను రాష్ట్రాభివృద్ధికి వినియోగించడం తప్ప. నేను ప్రస్తుతం మూసీ కాన్సెప్ట్ తయారీలో నిమగ్నమయ్యాను. దీని తర్వాత పూర్తిస్థాయిలో రంగంలోకి దిగుతా.

**డీపీఆర్ రూపకల్పనలో కన్సార్షియం**

అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఐదు కన్సల్టెన్సీ సంస్థల కన్సార్షియం మూసీ పునరుజ్జీవం డీపీఆర్‌ను రూపొందిస్తోంది. ఈ పనిని రూ.141 కోట్లతో అప్పగించాం. డిజైన్, డ్రాయింగులు, నిర్మాణాలు, ఆర్థిక మోడల్ ఇలా అన్నీ తయారు చేస్తారు. మూసీ పునరుజ్జీవం ప్రాంతంలో ఓ రైతు బజార్ ఉంది. అందులో విక్రయించుకునేవారందరికీ ప్రత్యామ్నాయం చూపాల్సిందే కదా. చిన్న ఉద్యోగులు, వ్యాపారులు ఇలా ఎవరి హక్కులకూ భంగం కలగనివ్వం. ఇలాంటి వారికోసమే ప్రత్యేకంగా బజార్లు ఏర్పాటు చేస్తాం. మూసీ పునరుజ్జీవం పూర్తయితే నైట్ బజార్లు తెరుచుకుంటాయి. ఆర్థికంగా ఇవన్నీ కొత్త కేంద్రాలుగా మారతాయి. ఇంకో నగరాన్ని సృష్టించినట్లవుతుంది. సామాన్యులకు అవసరమైన వినోదాలన్నీ ఇక్కడ ఉంటాయి.

**అభ్యంతరాలు, సందేహాలుంటే చెప్పండి...**

అభ్యంతరాలు, సందేహాలు ఉంటే చెప్పమని అడిగా. మీకున్న ప్రపంచ పరిజ్ఞానం, పదేళ్ల పాలనానుభవం కలిపి ఏం చేయాలో, తక్కువ ఖర్చుతో ఎలా చేయవచ్చో చెప్పండి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్ ఏం కోరుకుంటున్నారో వారికే తెలియదు. మల్లన్నసాగర్‌లో 50 వేల ఎకరాల భూమి పోయింది. 14 గ్రామాల ప్రజలు నిర్వాసితులయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటివరకు రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేశారు. మరో రూ.47 వేల కోట్ల పనులున్నాయి. అయినా ఆ ప్రాజెక్టు కూలిపోయింది. మూసీ పునరుజ్జీవం కోసం తీసుకుంటున్నది మూసీ భూమే. అక్కడి ప్రజలకు ఇళ్లు, పరిహారం, ఇతర సౌకర్యాలు, ప్రత్యామ్నాయ ఉపాధి ఇలా అన్నీ ఇచ్చి ఆదుకుంటాం.

**దీపావళికి కొత్త అర్థం చెప్పారు..**

తన తాతలకు లేని సూటూ బూటూ కేటీఆర్‌కు ఎందుకు? మీరు అభివృద్ధి చెందవచ్చు.. కానీ ఈ నగరం పరివర్తన చెందకూడదా? మీలా అందరికీ ఫాంహౌస్‌లు, భవనాలు ఉండవు కదా. దీపావళికి కూడా కొత్త అర్థం చెప్పారు. దీపావళి అంటే చిచ్చుబుడ్లు అని తెలుసు.. కానీ జన్వాడ ఫామ్‌హౌస్‌లో సారా బుడ్లు బయటపడ్డాయి. పోలీసులకు సమాచారం వస్తే వెళ్లారు. కానీ కేసినో, విదేశీ మద్యం, నాన్‌డ్యూటీ మద్యంతోనా దీపావళి?

**కాన్సెప్ట్ మాత్రమే నాది..**

మూసీ పునరుజ్జీవానికి కాన్సెప్ట్ మాత్రమే నాది. దాన్ని ఎలా చేయాలి. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలోనా, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లోనా అన్నది కన్సార్షియం సిఫార్సు చేస్తుంది. కాన్సెప్ట్ పూర్తయ్యి, పని ప్రారంభించడానికి 18 నెలలు పడుతుందనుకున్నాం... కానీ నిర్విరామంగా పనిచేస్తున్నందున మూడు నెలల్లో సిద్ధమవుతుంది. మేం నిరంతర అభివృద్ధితో పాటు అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాం, వ్యవస్థను నిద్రపోనివ్వడం లేదు' అని సీఎం వివరించారు.

**హైదరాబాద్ అభివృద్ధికి ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు**

మూసీ ప్రాజెక్టుకు రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తారన్న విపక్షాల విమర్శలపై ప్రస్తావించగా.. భూసేకరణ, పునరావాసం ఖర్చు మాత్రమే ప్రభుత్వం భరిస్తుందని, ఇతర ఖర్చులు భరించే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేయాలన్నది తమ లక్ష్యమని వివరించారు. 'ఇందులో మెట్రోరైలు రెండోదశ అభివృద్ధికి రూ.25 వేల కోట్లు, ఫ్యూచర్ సిటీ మెట్రో రైలుకు రూ.10 వేల కోట్లు, ఆర్ఆర్ఆర్‌కు రూ.35 వేల కోట్లు, రేడియల్ రోడ్లకు రూ.10 వేల కోట్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిలు, మూసీ పరిహారం, ఎస్టీపీలకు కలిపి రూ.10-15 వేల కోట్లు ఖర్చు చేస్తాం. గోదావరి నీటిని మళ్లించే పనికి రూ.6-7 వేల కోట్లు ఇందులో భాగమే. కంటోన్మెంట్‌లో రెండు ఎలివేటెడ్ కారిడార్లకు రూ.10 వేల కోట్లు ఖర్చవుతాయి. దీని గురించి వై.ఎస్., కేసీఆర్ ప్రభుత్వాలు ప్రయత్నించినా రాని అనుమతులు నేను మొదటి మూడు నెలల్లోనే సాధించా' అని తెలిపారు.

**కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది..**

'మేం అధికారంలోకి వచ్చిన 10నెలల్లో భూములు, ఓఆర్ఆర్ వంటివి అమ్మేయలేదు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే.. రుణమాఫీ, ఇతర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మేం రూ.49 వేల కోట్ల రుణం తెస్తే, పాత అప్పులకు రూ.56 వేల కోట్లకు పైగా కిస్తీలు చెల్లించాం. ప్రతినెలా రాష్ట్ర బడ్జెట్ నుంచి రూ.ఆరేడు వందల కోట్లు అదనంగా రుణాలకే కట్టాల్సి వచ్చింది. రూ. 3 లక్షల కోట్లు అప్పు ఉందనుకుంటే.. మేం అధికారంలోకి వచ్చాక వివరాలు తీస్తే రూ. 7.5 లక్షల కోట్లు తేలింది. ప్రతి నెలా మొదటి రోజు జీతాలిస్తున్నాం. రుణమాఫీకి రూ.18 వేల కోట్లు చెల్లించాం. కాంట్రాక్టర్లకు రూ.52 వేల కోట్ల బకాయిలు పెట్టి పోతే రూ.10 వేల కోట్లు చెల్లించాం. గృహలక్ష్మి, మహిళలకు ఉచిత బస్సు లాంటివన్నీ అమలు చేశాం.

**మాట్లాడకుండా అడ్డుకోం..**

గత ప్రభుత్వంలో మాదిరి మేం అణచివేతలకు పాల్పడం. ఎవరేం మాట్లాడతారో మాట్లాడనివ్వండి. చివరకు పోలీసులు కూడా బయటికొచ్చి మాట్లాడుతున్నారు. చర్చ జరగకుండా అనుమానాలు నివృత్తి కావు, అనుమానాలు తీరకుంటే అభివృద్ధి జరగదు. నేను ఫుట్‌బాల్ ఆటగాడిని. క్రికెట్‌లో లాగా ఇద్దరు యాక్టివ్‌గా ఉంటే ఫుట్‌బాల్‌లో సరిపోదు. అందరూ చురుగ్గా ఉండాలి. ఫుట్‌బాల్‌లో మ్యాపింగ్ చేస్తారు. నేను క్రికెట్ కాదు, ఫుట్‌బాల్ ఆడుతున్నా' అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. విపక్షాల్లో అందరూ మాట్లాడుతుండగా.. కాంగ్రెస్‌లో కొందరు మాత్రమే మాట్లాడుతున్నారేంటని ప్రశ్నించగా.. 'కాంగ్రెస్ ఉమ్మడి కుటుంబంలాంటిది. అందులో ఒక్కొక్కరు ఒక్కో రకంగా ఉంటారు కదా' అని సమాధానమిచ్చారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను త్వరలోనే సియోల్‌కు పంపిస్తామని, అక్కడికెళ్లి చూస్తే వాస్తవాలు తెలుస్తాయని ముఖ్యమంత్రి అన్నారు.

**ఊగిసలాటకు అవకాశం లేదు..**

'ఏ పనికైనా ఊగిసలాట ఉండకూడదు. డీఎస్సీ పూర్తి చేశాం. ఉద్యోగాలొచ్చిన వారు చేరారు. మిగిలిన వారు వేరే పనులకు వెళ్లిపోయారు. లేదంటే ఇది పూర్తి కాదు, ఇంకో పని చేసుకోరు. గ్రూప్-1 కూడా అంతే. త్వరగా భర్తీ చేయకుంటే అందరూ ఎప్పుడూ కోచింగ్ సెంటర్లలోనే ఉంటారు. దీనివల్ల ఆ సెంటర్లకు, దీన్ని రాజకీయం చేసేవారికీ సమస్యేమీ లేదు. నష్టపోయేది అభ్యర్థులే. వారిని దృష్టిలో పెట్టుకునే వేగంగా భర్తీ చేస్తున్నాం. 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలిచ్చాం. గ్రూప్-1 మెయిన్‌కు క్వాలిఫై అయిన వారిలో 52 శాతం బీసీలుంటే, 28 శాతం ఎస్సీ, ఎస్టీలున్నారు. అగ్రకులాలవారు 10 శాతం లోపే ఉన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్లోనే ఈ వివరాలున్నాయి. కానీ ప్రచారం ఇంకో రకంగా చేశారు. ఉద్యోగాల భర్తీ, 25 రోజుల్లో రూ.18 వేల కోట్ల రుణమాఫీనే మా చిత్తశుద్ధికి నిదర్శనం. తక్కువ సమయంలో ఇలా చేసిన చరిత్ర ఏ రాష్ట్రంలోనైనా ఉందా' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. స్కిల్స్ యూనివర్సిటీకి కంపెనీలు విరాళాలు ఇవ్వడాన్ని ప్రస్తావించగా.. 'గత పాలకులు సొంతానికి కొల్లగొట్టారు. మేం ప్రజా ప్రయోజనాల కోసం ఇమ్మంటున్నాం' అని సీఎం వ్యాఖ్యానించారు.

**చట్టప్రకారం జరుగుతాయి..**

త్వరలోనే కొన్ని బాంబులు పేలతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా.. ఆయన ఏ సందర్భంలో ఈ వ్యాఖ్యలు చేశారో తెలియదని సీఎం బదులిచ్చారు. 'కాళేశ్వరం, విద్యుత్తు ఒప్పందాలు, ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతోంది. తుది నివేదికలొచ్చాక చట్టప్రకారం చర్యలుంటాయే తప్ప.. ఎవరిపైనా కక్షగట్టి వేధించబోం. చట్టప్రకారం నడుచుకుంటే ఎవరు నిందితులో వాళ్లు జైలుకు పోతారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దయ్యింది. ఆయన ఇప్పుడు అక్కడ అక్రమ వలసదారుగా ఉన్నట్లే' అని ముఖ్యమంత్రి అన్నారు.

**మొదటి దశలో బాపూఘాట్ నుంచి ఎగువకు**

మూసీ పునరుజ్జీవం మొదటి దశలో బాపూఘాట్ నుంచి ఎగువ భాగంలో పనులు చేపడతాం. ఉస్మాన్‌సాగర్ నుంచి 11.5 కి.మీ. దూరం, హిమాయత్‌సాగర్ నుంచి 9.5 కి.మీ. దూరం జలాలు ప్రవహించి బాపూఘాట్ వద్ద కలుస్తాయి. అక్కడ ప్రపంచంలోనే ఎత్తయిన గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. ఇక్కడి నుంచి ఎగువకు 21 కి.మీ. మేర నూరు శాతం మొదటి దశలో పూర్తి చేస్తాం.

# ఏపీని అగ్రగామిగా తీర్చిదిద్దుదాం రండి

- మొదటి పేజి తరువాయి

బాలసుబ్రహ్మణ్యం, అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌లతో వేర్వేరుగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో కల్పిస్తున్న అవకాశాలు, ప్రోత్సాహకాలు, రాయితీలు, మౌలిక సదుపాయాల గురించి వారికి వివరించారు. రాష్ట్రానికి రావాలని ఆహ్వానించగా వారు సానుకూలంగా స్పందించారు. ఏపీలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ రంగాల అభివృద్ధికి సహకరిస్తామని సత్య నాదెళ్ల హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలిస్తామని ప్రియా సుబ్రహ్మణ్యం, శంతను నారాయణ్ చెప్పారు. రెడ్‌మండ్‌లో మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. 'క్లౌడ్ ఆధారిత ప్లాట్‌ఫాంల అమలు, డేటా ఎనలిటిక్స్‌కి ఏఐ వినియోగం, సైబర్ సెక్యూరిటీ మెరుగుపరచడం, స్మార్ట్‌సిటీ కార్యక్రమాల్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న డిజిటల్ గవర్నెన్స్ విధానాలకు సహకరించాలి. ఏపీని సాంకేతికత రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐటీ హబ్‌లు, ఇన్నోవేషన్ పార్కులను నిర్మిస్తున్నాం. ఇందుకు మైక్రోసాఫ్ట్ సహకారం అవసరం. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా సెంటర్ల ఏర్పాటుతో ఏపీ ప్రపంచస్థాయి సంస్థలకు ప్రాంతీయ కేంద్రంగా మారుతుంది' అని తెలిపారు.

అగ్రిటెక్-ఏఐ అనుసంధానంతో విప్లవాత్మక మార్పులు

'ఏపీలో అత్యుత్తమ ఐటీ, ఇంజినీరింగ్ ప్రతిభావంతుల్ని తయారుచేసే విద్యావ్యవస్థ ఉంది. రాష్ట్రానికి వ్యవసాయం వెన్నెముక. అగ్రిటెక్-ఏఐ అనుసంధానంతో రాష్ట్రంలోని వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులొస్తాయి. మైక్రోసాఫ్ట్ సాంకేతిక నైపుణ్యంతో ఉత్పాదకతను పెంచే వ్యవసాయ విధానాల్ని అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో భాగంగా సులభంగా అనుమతులు, వేగంగా ప్రాజెక్టు అమలు, వాణిజ్య అనుకూల విధానాలతో రాష్ట్రప్రభుత్వం వడివడిగా అడుగులేస్తోంది' అని వివరించారు. అనంతరం సత్య నాదెళ్ల మాట్లాడుతూ.. మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో క్లౌడ్ సేవలు, ఏఐ-డ్రివెన్ సొల్యూషన్ రంగంలో 211.9 ట్రిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించిందని ఆయన వెల్లడించారు.

**అడోబ్ పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఏర్పాటుచేయండి**

శాన్‌ఫ్రాన్సిస్కోలో అడోబ్ ప్రధాన కార్యాలయంలో సీఈఓ శంతను నారాయణ్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. 'ఏపీలో అడోబ్ పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కేంద్రం ఏర్పాటుచేయాలి. డిజిటల్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫాంలలో ఏఐ ఆధారిత పరిష్కారాలను ఏకీకృతం చేయడంలో అడోబ్ భాగస్వామ్యం అవసరం. ప్రజాసేవలను క్రమబద్ధీకరించడం, ప్రభుత్వ కార్యకలాపాలను మరింత సమర్థంగా నిర్వహించడానికి, స్మార్ట్ పాలన, ఏఐ ఆధారిత పరిష్కారాల అమలులో రాష్ట్రప్రభుత్వంతో కలిసి పనిచేయండి. ప్రభుత్వ సేవలు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల్లో అడోబ్ ఏఐ సేవలు, సృజనాత్మకత, డిజిటల్ అనుభవం ఏపీకి ఉపయోగపడతాయి. పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, స్టార్టప్‌లకు అడోబ్ సృజనాత్మక సాధనాలు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడతాయి' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

**యాపిల్ తయారీ యూనిట్‌కి ఏపీ అనువైనది**

శాన్‌ఫ్రాన్సిస్కోలోని యాపిల్ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా బాలసుబ్రహ్మణ్యంతో సమావేశమయ్యారు. యాపిల్ ఆర్ అండ్ డీ కేంద్రం నెలకొల్పడానికి ఏపీ అనువైన ప్రాంతమని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి కోరారు. 'రాష్ట్రంలోని నాలుగు ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లలో కోరుకున్నచోట యూనిట్ స్థాపనకు సదుపాయాలు కల్పిస్తాం. రాష్ట్రాన్ని గ్లోబల్ టెక్నాలజీ, మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దడానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నాం. యాపిల్ భాగస్వామ్యంతో నైపుణ్య శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అనువైన విద్యాసంస్థలు ఉన్నాయి. ఆర్థికవృద్ధితో పాటు సాంకేతిక పురోగతి, సమాజాభివృద్ధి లక్ష్యాల సాధనకు రాష్ట్రప్రభుత్వంతో కలిసి దీర్ఘకాలిక భాగస్వామ్యం వహించాలి' అని కోరారు.

## ఉపాధ్యాయులతో కులగణన

- మొదటి పేజి తరువాయి

నుంచి మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. భట్టి మాట్లాడుతూ.. "ఎన్యుమరేటర్లకు సమర్థంగా శిక్షణ ఇవ్వాలి. ప్రజలను అడగాల్సిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన కల్పించాలి. ఒక్కో టీచర్ ఏయే ఇళ్లకు వెళ్లాలనే జాబితాను ముందుగా తయారుచేసి ఇవ్వాలి. సర్వేకు సహకరించాలని ప్రతి గ్రామంలో దప్పు చాటింపు ద్వారా ముందే ప్రకటించాలి. కులగణనపై ప్రచారం చేయడానికి మీడియాను విస్తృతంగా ఉపయోగించుకోవాలి. సర్వే నిర్వహించే సమయంలో కలెక్టర్లు క్షేత్రస్థాయిలో తిరిగి తనిఖీలు చేయాలి" అని సూచించారు. ప్రజల సామాజిక, ఆర్థిక, ఆదాయ, విద్య, రాజకీయ స్థితిగతుల వివరాలన్నీ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే సమాజంలో సమానత్వం కోసం విధానాలను రూపొందించగలమని అన్నారు.

## ఏపీలో 54 కరవు మండలాలు.. జాబితా విడుదల చేసిన ప్రభుత్వం!

- మొదటి పేజి తరువాయి

జారీ చేశారు. మిగతా 21 జిల్లాల్లో కరవు పరిస్థితులు లేనట్టుగా రిపోర్టులు వచ్చినట్లు వెల్లడించింది. ఇక 54 మండలాల్లో 27 చోట్ల తీవ్రమైన, మరో 27 మండలాల్లో మధ్యస్థంగా కరవు పరిస్థితులు ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అనంతపురం, అన్నమయ్య, కర్నూలు, సత్యసాయి, చిత్తూరు జిల్లాలోని 54 మండలాలు కరవు బారిన పడినట్టు సర్కార్ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించిన జగన్

వైసీపీ అధినేత జగన్ బెంగళూరు నుంచి కడప జిల్లా ఇడుపులపాయ వచ్చారు. పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. జగన్ ఇడుపులపాయలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. తండ్రి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.అనంతరం పులివెందుల బయల్దేరి వెళ్లారు. జగన్ తన సొంత నియోజకవర్గం పులివెందులలో మూడ్రోజుల పాటు కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటారు. జగన్ ఇడుపులపాయ పర్యటనకు సంబంధించిన ఫొటోలను మాజీ మంత్రి విడదల రజని సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు డ్రగ్స్ టెస్ట్ చేయాలె

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయాలని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఇవాళ ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్ వ్యవహారం బయటికొచ్చిన ప్రతి సారి ఆ పార్టీ ఎమ్మెల్యేలు బయటికి వచ్చి మాట్లాడుతున్నారని ఆరోపించారు. సిగ్గు, శరం ఉంటే డ్రగ్స్ టెస్ట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్ పాకాలా, విజయ్ మద్దూరిని వెనకేసుకు రావడానికి కేటీఆర్ కు సిగ్గుండాలని ఫైర్ అయ్యారు. విజయ్ మద్దూరి కేటీఆర్ బినామీ అని అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. గత ప్రభుత్వం డ్రగ్స్ కేసును ఎలా దారి మ ళ్లించిందో అందరికీ తెలుసన్నారు. జన్వాడ పామ్ హౌస్ అంటే నే కాంట్రవర్సీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేస్తుంటే.. వాళ్ళు డ్రగ్స్ ని ప్రేరేపించాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణను కేసీఆర్ కుటుంబం ఏం చేయాలనుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్ పాకాల తనకు డ్రగ్స్ ఇచ్చారని విజయ్ ఒప్పుకున్నారని చెప్పారు. ఇప్పుడు స్టేట్ మెంట్ మార్చుతున్నారని మండిపడ్డారు. ఫాంహౌస్ దొర కేసీఆర్ డీజీపీకి ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఈ కేసులో ఆయన పర్సనల్ ఇంట్రెస్ట్ ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కేసీఆర్ బయటికి రావాలని, ఆయన ఎక్కడ ఉన్నారని ప్రజలు అడుతున్నారని అన్నారు.

## రూ.50 కోట్లు దారి మళ్లాయ్..!
## మళ్లీ తెరపైకి ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారం

- మొదటి పేజి తరువాయి

నిర్వహణకు ఏక పక్షంగా చెల్లింపులు జరగడం, ఆర్బీఐ అనుమతి తీసుకోకుండా విదేశీ సంస్థకు నిధులు బదిలీ చేయడంపై మున్సిపల్ శాఖ ఫిర్యాదు చేసింది. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఫార్ములా ఈ రేసింగ్‌ను నిర్వహించారు. హుస్సేన్ సాగర్ చుట్టూ 2.8 కిలో మీటర్ల ట్రాక్ నిర్మించి ఫిబ్రవరి 11వతేదీ 2023న మొదటిసారి ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహించారు. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి10న నిర్వహించేందుకు ఫార్ములా ఈ ఆపరేషన్‌తో బీఆర్ఎస్ ప్రభుత్వం గతేడాది అక్టోబర్‌లో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు సదరు సంస్థకు బదిలీ అయ్యాయి. డిసెంబర్‌లో ఆ పార్టీ అధికారం కోల్పోయింది. సర్కారు నిబంధనలు పాటించకపోవడంతో హైదరాబాద్‌లో ఈ రేస్ నిర్వహించడం లేదని ఎఫ్ఈవో ప్రకటించింది.అప్పటి కేబినెట్ అప్రూవల్ లేకుండా, కేవలం అప్పటి మంత్రి కేటీఆర్ ఫోన్‌లో ఇచ్చిన ఆదేశాలతో రూ.55 కోట్లు విదేశీ సంస్థకు విడుదల చేయడం గమనార్హం. ఈ అంశం కలకలం రేపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా డబ్బును విదేశీ సంస్థకు విడుదల చేయడం దుమారం రేపుతోంది. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం అనుమతిస్తే ఏం జరుగుతుందో అనేది హాట్ టాపిక్‌గా మారింది.

## పేర్లు డైరీలో రాసి పెడ్తున్నం

- మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు 20 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. రేవంత్‌రెడ్డి వచ్చాక పాత స్కీంలను ఆపేశారన్నారు. రుణమాఫీ చేయలేదు. నన్ను రాజీనామా చేయమంటున్నారని ఫైర్‌అయ్యాడు. 'ఎనముల రేవంత్ కాదు.. ఎగవేతల రేవంత్. ఢిల్లీకి మూటలు పంపేందుకు.. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎంకు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా..? రైతుబంధు ఇవ్వని కాంగ్రెస్‌ను ఉరికించాలి. పత్తి రైతులకు మద్దతు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారు. వరంగల్‌డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారు. సీఎం వచ్చిన తర్వాత బతుకమ్మ చీరలను ఆపేశారు. డెడ్ లైన్లు మారాయి.. పత్రికల్లో హెడ్ లైన్లు మారాయి.. కాని రైతు రుణమాఫీ మాత్రం ఓ లైన్ రాలేదు. సర్కార్ దవాఖానాల్లో మందులు కూడా లేవు. 29 జీవోతో నిరుపేద నిరుద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతుంది. రాష్ట్రంలో ప్రజాపాలన కాదు. పోలీసు పాలన సాగుతోంది. సీఎంకు పాలన మీద పట్టు లేదు. బీఆర్ఎస్ పోరాటంతోనే కరెంట్ బిల్లులు పెరగలేదు. వచ్చే అసెంబ్లీలో ప్రభుత్వం మెడలు వంచుతాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి' అని హరీష్ రావు అన్నారు.

## చేనేత కార్మికులకు అండగా నిలువాలి

- మొదటి పేజి తరువాయి

సంస్థలకు అవసరమగు వస్త్రాన్ని తప్పనిసరిగా టెస్కో ద్వారా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. 2025-26 ఏడాదికి అవసరమగు వస్త్రాలు ఇండెంట్‌ను టెస్కో కు వచ్చే నెల 15 లోగా ఇవ్వాలని ఆదేశించారు. ఇక చేనేత కార్మికుల ఉపాధికి తోడ్పాటు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.

## వాయుకాలుష్యం పెరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- మొదటి పేజి తరువాయి

జరిగినా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలిచ్చినట్లు హోం మంత్రి వివరించారు. 100, 101 నంబర్లకు ఫోన్లు చేసి టపాసుల అక్రమ తయారీపై పోలీస్, ఫైర్ వ్యవస్థలకు ప్రజలు ఫిర్యాదు చేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఏడిద గ్రామం తరహా దీపావళి టపాకాయల పేలుడు ఘటనలు జరగకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. దేశవ్యాప్తంగా వాయుకాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోనూ ప్రత్యేక చర్యలు చేపట్టాలని పవన్ కల్యాణ్ అన్నారు.

## 328 కేంద్రాల్లో పత్తిని కేంద్రమే కొనుగోలు చేయాలి

- మొదటి పేజి తరువాయి

సూచించారు.

ఆయిల్‌పామ్‌సాగుతో అధిక లాభాలు వస్తాయన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతరపంటలను సైతం సాగు చేసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని అన్నారు. రైతుల కోసం సాంకేతిక పరమైన పనిముట్ల అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం కనీసం మద్దతు ధరలు ప్రకటించి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

- అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మణుగూరు డివిజన్ కార్యదర్శి చెట్టుపల్లి.నాగేశ్వరరావు



**సి కే న్యూస్, పినపాక నియోజక వర్గం, అక్టోబర్ 29,** రైతులు పండించిన అన్ని రకాల పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) అనుబంధ అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మణుగూరు డివిజన్ కార్యదర్శి చెట్టుపల్లి. నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ప్రతినిధి బృందం పినపాక డిప్యూటీ తహసీల్దారు గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలం రైతులకు సహకరిస్తుందని నిపుణులు ప్రకటించినప్పటికీ,గతి తప్పిన వాతావరణ మార్పులతో, అతివృష్టి,అనావృష్టి ,వరదలతో ,చీడలతో పంటలు బాగా దెబ్బతిన్నాయన్నారు. పంటల రక్షణకు రైతులు పెట్టుబడులు పత్తికి ఎకరాకి 40 నుండి 60 వేల వరకు వరికి ఎకరానికి 30 వేల వరకు పెట్టుబడులు పెట్టి ఉన్నారు అన్నారు. ఇంత పెట్టుబడి పెట్టినా దిగుబడి సగమే వచ్చే పరిస్థితి ఉందన్నారు. 33% పంట నష్టం జరిగితేనే పరిహారం ఇస్తానన్న ప్రభుత్వాలు 50% నష్టపడ్డ సరిగా పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. ఇలాంటి పరిస్థితులలో పండిన పంటలనైనా ప్రభుత్వం తన సంస్థల ద్వారా సకాలంలో మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని కోరారు. పంటలన్నింటికీ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన కనీసం మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలని, తేమ పేరుతో పంటల ధరలు తగ్గించరాదని, అకాల వర్షాలకు తడిసిన పత్తి, వరి ,మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, పంట ఉత్పత్తులు తడవకుండా ఉచితంగా టార్ ఫాలిన్లు సరఫరా చేయాలని, రబీ, ఖరీఫ్ కలిపి 15 వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయాలని, దొడ్డు, సన్నధాన్యంతో పాటు అన్ని పంటలకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు కొమరం. రవి, ఎం. వీరనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గాడి విజయ్ జన్మదిన వేడుకలు.

- సామాజిక సేవతో పాటు విజయ్ 25 సార్లు రక్తదానం చేయడం అభినందనీయం.
- జన్మదిన వేడుకలో పలువురు సీనియర్ నాయకులు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 29,**మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మండల పార్టీ నాయకులు, యువజన నాయకులు ఆధ్వర్యం లో భద్రాచలం యూత్ కాంగ్రెస్ డివిజన్ నాయకులు గాడి విజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... గాడి విజయ్ రాజకీయాల్లోనే కాకుండా సామాజిక సేవలో కూడా ముందు ఉండడం అభినందనీయమన్నారు. బ్లడ్ ఆర్గనైజేషన్ నడుపుతూ స్వయంగా 25 సార్లు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలవడం విజయ్ గొప్పతనం అన్నారు. భద్రాచలం ప్రజలకు సుపరి చితుడుగా ఉన్న విజయ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణ మూర్తి, అరికెల తిరుపతిరావు, రత్నం రజనీకాంత్, నర్రా రాము, చింతాడి చిట్టిబాబు, చేగొండి శ్రీనివాస్, మామిడి పుల్లారావు, , పుల్లగిరి నాగేంద్ర, సతీష్, ప్రవీణ్, అరుణ్, జమీర్, కాపుల శ్రీను, రసమళ్ళ రాము యూత్ నాయకులు వెంకట్, గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, ఏలురి రాము, రౌతుల శ్రీరామ్, సాయి నాయక్, ప్రభ, సాయి తదితరులు పాల్గొన్నారు....

# కొత్తగూడెం, మెడికల్ కాలేజీ లో ఏసిబి అధికారుల దాడులు..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 29,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, మెడికల్ కాలేజీ ఎఓ. ఖలిలుల్లా, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ లు 3 లక్షల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసిబి అధికారులు.



# శ్రీ శక్తి క్యాంటీన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 29,**మణుగూరు ప్రభుత్వ 100 పడకల హాస్పిటల్ లో ఇందిరా మహిళ శ్రీ శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం క్యాంటీన్ సందర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజున ప్రభుత్వ హాస్పిటల్లో ఇందిరా శ్రీ శక్తి క్యాంటీన్ ప్రారంభించడం చాలా ఆనందకరమని మహిళలు స్వయం శక్తితో ఎదగడం కొరకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా వ్యాపారం చేసుకునే అవకాశాన్ని కల్పించడం ప్రభుత్వం ఒక గొప్పతనం అని ఈ క్యాంటీన్లో రుచికరమైన ఆహారాన్ని అందరికీ అందించాలని మీ యొక్క కృషి ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు అనంతరం కుక్ ట్రైనింగ్ చేసిన మహిళకు ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేశారు క్యాంటీన్ కి చెందిన మహిళలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని శాలువా తో సన్మానించారు పాయం మహిళా సభ్యులకు కృతజ్ఞతలు చెప్పి శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్



పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జియో పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి.




– రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 29,**జియో సంస్థ తమ నిర్వహణలో ఉన్న పెట్రోల్ బంక్ లలో 1 లీటర్ పెట్రోల్ కు 3 రూపాయలు తగ్గించి విక్రయిస్తున్నారని, వారి సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ లోని జియో బి పి మొబైలిటీ లో మంగళవారం నుండి నవంబర్ 19 తేదీ వరకు పెట్రోల్ ధర ను లీటర్ కు 3 రూపాయలు తగ్గించనున్నది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ రాయితీ ఉండనున్నది. మొదటి రోజు తగ్గింపు ధరల విక్రయాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జియో చేపట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జియో పెట్రోల్ బంక్ మేనేజర్ సంజీవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లు యర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసుదేవరావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై. వెంకటేశ్వరరావు, ఉండేటి శాంతి వర్ధన్, అజిత్, పెట్రోల్ బంక్ సిబ్బంది నాగరాజు, కిరణ్ కుమార్, గోపాల స్వామి, వెంకటేశ్వర్లులి తదితరులు పాల్గొన్నారు.

# శానిటరీ నాప్కిన్ యూనిట్ ను సందర్శించిన ఐటిడిఏ పీఓ

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 29,** ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ మంగళవారం పర్యటించారు. ఎం ఎస్ ఎం పథకం అమల్లో భాగంగా ఐటిడిఏ భద్రాచలం నుంచి మంజూరైన పథకాల పర్యవేక్షణలో భాగంగా టేకులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సఖి సానిటరీ నాప్కిన్ యూనిట్ను భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సందర్శించి పలు సూచనలు ఆదేశాలు ఇచ్చారు. మిషనరీ ఎక్కడ కొనుగోలు చేసింది రోజుకి ఎన్ని ఉత్పత్తి తయారీ అవుతుంది, ఎక్కడ అమ్ముతారు, మార్కెటింగ్ సౌకర్యాలు ఇప్పటివరకు చూసుకున్నారా, అనేది సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

భవిష్యత్తులో ఇంకా ఎలాంటి సహకారం అవసరం ఉంటుందో సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి బోడులో ఏర్పాటు చేసిన పేపర్ బ్యాగుల తయారీ కేంద్రాన్ని సందర్శించి పది రోజుల్లో యూనిట్ స్టార్ట్ అయ్యే విధంగా ప్రణాళిక



చేసుకోవాలని లేని ఎడల వారికి మరో జీవనోపాధి ఎంచుకొని యూనిట్ ని స్టార్ట్ చేసే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రవికుమార్, జెడియం హరి, సిసి శ్రీలత, సునీల్ గ్రూప్ సభ్యులు గౌసియా, పుల్లమ్మ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# క్యూబా పై అమెరికా నిరంకుశ నిర్బంధాన్ని ఎత్తి వేయాలి..

- మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు...
- అమెరికా సామ్రాజ్యవాద విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన.....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 29,**క్యూబా దేశం పై అమెరికా సామ్రాజవాద పెత్తనం తో నిరంకుశ నిర్బంధాన్ని ఎత్తివేయాలని అమెరికా విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు తీర్పునిచ్చారు. మంగళవారం భద్రాచలం అంబేద్కర్ సెంటర్ అమరవీరుల స్థూపాల వద్ద సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు మాట్లాడుతూ ప్రపంచంలో అమెరికా దేశం సామ్రాజ్యవాద విధానంతో అనేక చిన్నచిన్న దేశాల పై ముఖ్యంగా అమెరికాకు పక్కనే ఉన్న క్యూబా దేశంపై అనేక ఆర్థిక, నిరంకుశ, నిర్బంధాన్ని, ప్రయోగిస్తూ ఆ దేశంలో ఉన్నటువంటి 11 మిలియన్ల ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని అక్కడ ఉన్న ప్రభుత్వం సోషలిస్టు ప్రభుత్వం అయినందున ఆ ప్రభుత్వాన్ని ఏదో విధంగా కూల్చాలని దురుద్దేశంతో విద్యుత్ సౌకర్యాలను కూడా లేకుండా దానికి కావలసిన ముడి సరుకులైన ఇంధనాన్ని కూడా సరఫరా కాకుండా అడ్డుకుంటున్నదని ఈ విధానాన్ని ఈ నెల 28,29 తేదీల లో ఐక్య రాజ్యసమితిలో చర్చకు వస్తున్నందున ప్రపంచంలోని సోషలిస్టు దేశాలు మరియు కార్మిక సంఘాలన్నీ నిరసన తెలియజేసి ఐక్యరాజ్యసమితిలో క్యూబా కు అనుకూలంగా తీర్మానం చేసే విధంగా నిరసన ర్యాలీలు ధర్నాలు చేయాలని పిలుపునిచ్చిన దానిలో భాగంగా రోజు భద్రాచలం లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని కావున ఇప్పటికైనా అమెరికా ప్రపంచ దేశాల పై పెత్తనాన్ని వదులుకోవాలని ఇ ప్పటికే ఒకపక్క మూడో యుద్ధం వస్తుందా ప్రపంచ దేశాలు భయపడుతున్నందున అనే విధంగా రష్యా




,ఉక్రెయిన్ ,యుద్ధం పాలస్తీనా ,ఇజ్రాయిల్ యుద్ధం ఉక్రెన్ని ,ఇజ్రాయిల్ ను ప్రోత్సహిస్తూ వారి దేశంలో తయారయ్యే ఆయుధాలు అన్నిటిని అమ్ముకుంటూ అక్కడ ప్రజల రక్తాన్ని పీల్చే పనిచేస్తున్న అమెరికా విధానాన్ని ఎండగట్టాలని ఇప్పటికైనా భారత ప్రజలు అర్థం చేసుకొని క్యూబా కు అండగా నిలవాలని కరోనా సమయంలో అనేక ప్రపంచ దేశాలకు తమ దేశంలోని డాక్టర్లను పంపించి అనేకమంది కరోనా నుండి కాపాడినటువంటి గొప్ప దేశం అని మన భారతదేశానికి రావలసి నటువంటి కరోనా వ్యాక్సిన్ కూడా భయపెట్టి మోడీని ఒప్పించి అమెరికా తీసుకువెళ్లిందని దుర్మార్గమైన అమెరికా ఇప్పటికైనా తన విధానాలు మార్చుకోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి, సిఐటియు పట్టణ నాయకులు బండారు శరత్ బాబు ,వైవి రామారావు, ఎన్ నాగరాజు, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, సున్నం గంగా, డి సీతాలక్ష్మి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజ శ్రీను ,ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు భూపేందర్, పట్టణ సిఐటియు నాయకులు ,జి లక్ష్మణ్, ఎంవి ఎస్ నారాయణ, రత్నం,డి రామకృష్ణ, డి రాఘవయ్య, చంద్ర లీల, పోసి, సుధా, భవాని, అజయ్ కుమార్ ,రాయల రాములు, రాజబాబు, ముత్తయ్య, మురళీకృష్ణ, రవి, రాము, వాసు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# శివలింగా పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన పాయం వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 29,**మణుగూరు మండలం శివలింగా పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు హాస్పిటల్ లోని అన్ని రికార్డులను పరిశీలించి పిహెచ్సిలో ఫార్మసిస్ట్ ప్రభాకర్ విధులు నిర్లక్ష్యం పట్ల డాక్టర్ శివ కుమార్ పై పాయం మండిపడ్డ విధులలో నిర్లక్ష్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలని మున్సిపాలిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 5 న తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం

- తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం సన్నాహక సమావేశం లో నిర్ణయం
- మాజీ ఫరూఖ్ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పంది వెంకట్రాంరెడ్డి.



**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 29:**షాద్ నగర్ పట్టణంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో మాజి జెడ్పీటీసీ ఉద్యమ కారుడు పంది వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉద్యమ కారులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలని, ఎలాంటి రాజకీయాలు లేకుండా కేవలం ఉద్యమ కారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని, ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేకుండా అందర్నీ కలుపుకు పోవాలని అన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 5 వ తేదిన మంగళవారం రోజు నాగులపల్లి రోడ్డు లో గల వాద్యాల వసంత రెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయించారు.. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఉద్యమ కారులు హాజరు కావాలని కోరారు. అలానే ఈ సమ్మేళనంలో 69 నాటి తొలి దశ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారులు సంక్షేమ సంఘం తాత్కాలిక అడహక్ కమిటీ ఎన్నుకున్నారు.సలహా దారులుగా కళ్లెం నరసింహ రెడ్డి, రాంబల్ నాయక్, మగులాల్ నాయక్, ఎమ్మే సత్తయ్య,గౌరవ అధ్యక్షులుగా పినపాక ప్రభాకర్, మిట్టు నాయక్,చైర్మన్గా పంది వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ లుగా అర్ల యాదయ్య, జాంగారి రవి, కన్వీనర్లుగా నక్కల వెంకటేష్ గౌడ్, మన్నె నారాయణ,కో కన్వీనర్లుగా మహ్మద్ సిరాజుదీన్, జాంగారి నర్సింలు,కో ఆర్డినేటర్గా దిలీప్ కుమార్.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు వెంకట్రాం రెడ్డి, రాంబల్ నాయక్,కళ్లెం నరసింహ రెడ్డి, మంగులాల్ నాయక్ , నక్కల వెంకటేష్ గౌడ్, మన్నె నారాయణ,ఎమ్మే సత్తయ్య, పినపాక ప్రభాకర్, అర్ల యాదయ్య, అనందేశ్వర్ రెడ్డి, మహ్మద్ సిరాజ్జుదీన్, జాంగారి నరసింహ, దిలీప్ కుమార్, బాబు రావు, బాలరాజు, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ట్రైకర్ సబ్సిడీ నిధులను విడుదల చేసి, నూతన యాక్షన్ ప్లాన్ ప్రకటించాలి.

- గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.
- కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ను అమలు పరచాలి.
- తెలంగాణ గిరిజన సమాఖ్య గిరిజన నేతలు కల్లూరి వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 29,**తెలంగాణ రాష్ట్రం లోనీ నీ అంత పాలను పారదోలి ప్రజా పాలన తీసుకురావడంలో రాష్ట్రంలోని ఆదివాసీ గిరిజనుల పాత్ర ముఖ్యమైనది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్నప్పటికీ గిరిజనులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయడం లో ఆమెడ దూరంలో వెనుకబడి ఉన్నది. రాష్ట్రంలో ఆదివాసి గిరిజనుల పైన ఎక్కడో ఒక దగ్గర ప్రతిరోజు భౌతిక దాడీలు అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికట్టాల్సి నటువంటి ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసి అరికట్టాల్సి నటువంటి అవసరం ఉంది.

తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నిరసన ధర్నా చేశారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ఇన్చార్జి కల్లూరి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్న కానీ నేటికీ గిరిజనుల కు ఇచ్చి నటువంటి హామీలు అమలు కావడం లేదు ముఖ్యంగా గిరిజన మంత్రిత్వ శాఖను కూడా ఇంకా ఏర్పాటు చేయలేదు గిరిజన సమస్యల ను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని వారు అన్నారు. రాష్ట్రంలో 2020 నుంచి నేటికీ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్నుండి 2017- 2018 నుంచి 2020 వరకు ఇవ్వాల్సి నటువంటి. 32122. లబ్ధిదారులకు రుణాలు దాదాపు 265 కోట్లు పెండింగ్లో ఉన్న సబ్సిడీని వెంటనే విడుదల చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలి గత నాలుగు సంవత్సరాల నుంచి యాక్షన్ ప్లాన్లు ఇవ్వకపోగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నిరుద్యోగ యువతీ యువకులు నిరాశ నీస్పృహలకు లోన వుతున్నారు. వీటి పరిష్కారం కొరకు.

ఈనెల అక్టోబరు 29వ తారీఖున రాష్ట్రంలోని అన్ని కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నిరసనలు తెలియచేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సోంది కుటుంబరావు, గోవింద్, లక్ష్మయ్య, నగేష్, సత్యనారాయణ, చందర్, వెంకటేశ్వర్లు, శంకర్, నరేష్, శ్రీనివాస్, జానకిరామ్, విజయ్ రమేష్, శివాజీ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

- అంతర్జాతీయ స్థాయిలో గాంధీజీ కాస్య విగ్రహం. ఏర్పాటు.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 29.** వలిగొండ పట్టణంలో గాంధీ విగ్రహానికి.. గాంధీ గ్లోబల్ వారిచే పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ జ్ఞాన ప్రతిష్ట జిల్లా కార్యదర్శి పాలకూర్ల వెంకటేష్ మాట్లాడుతూ మహాత్ముని ఆలోచనలో ప్రతిబింబించేలా అతిపెద్ద విగ్రహం మన హైదరాబాదులో ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షుడు కాసుల వెంకటేష్, కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కనుకల కిష్టయ్య, బెల్దే నాగేశ్వర్, పబ్బు ఉపేందర్ బోస్, కొండూరు భాస్కర్, ఈతాప రాములు, %ఎెహ% యాదగిరి, గంజి నారాయణ, బచ్చు శ్రీనివాస్ సంతోష్, అమర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**సికే న్యూస్ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీమాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం గ్రామపంచాయతీ అవకతవకలపై .

గ్రీవెన్స్ డే లో కలెక్టర్ ఆఫీసులో ఇచ్చిన కంప్లైంట్ ను పరిశీలించడానికి. మరియు గ్రామ సెక్రెటరీ పై ఇచ్చిన ఫిర్యాదు ను విచారణ చేపట్టడానికి

జిల్లా అధికారి. డి. ఎల్ .పి. ప్రతాప్ నాయక్ గ్రామపంచాయతీని పరిశీలించి కంప్లైంట్ పై విచారణ జరిపి మీడియాతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సురేష్ రెడ్డి మాజీ సర్పంచులు నరసింహ. వెంకటేశం .జిల్లా నాయకులు బోడ సుదర్శన్. వెంకటాపురం గ్రామస్తులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధి కోసమే మేము నిరంతరం పాటు పడుతామని ఎవరు ఏమి మాట్లాడినా గ్రామ అభివృద్ధి కోసమే ఐక్యమత్యంగా అభివృద్ధి చేసుకుంటామని మాట్లాడినారు .

జిల్లా నాయకులు బోడ సుదర్శన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అర్జున్ సారు జాయినింగ్ అయిన రోజు ఒక రోజు వచ్చినారు. ఇంతవరకు ఏడు నెలలు గడిచిన రాలేదు మరి ఇలాంటి ఆఫీసర్లు ఉంటే గ్రామపంచాయతీ అభివృద్ధి ఎలా ముందుకు సాగుతుంది. పై అధికారులు స్పందించి స్పెషల్ ఆఫీసర్ పైన చర్య తీసుకోవాలని మాట్లాడారు.

## విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవు.





- ఇంచార్జ్ జనరల్ మేనేజర్ టి లక్ష్మీపతి గౌడ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 29,**మణుగూరు ఏరియాలోని జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో గైర్హాజరు ఉద్యోగులకు మంగళవారం ఇంచార్జ్ జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. మణుగూరు ఏరియా లోని అన్నీ గనులు/ డిపార్ట్మెంట్ల నందు 2024 సంవత్సరంలో జనవరి నుండి సెప్టెంబర్ వరకు కనీసం 74 పనిదినాలు (మస్టర్లు) కూడా హాజరుకాని 90 మంది ఉద్యోగులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించడ మైనది. వీరిలో 39 మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరైనారు. వారు విధుల కు హాజరు కాకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఇందార్జ్ జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ సింగరేణి లాంటి గొప్ప సంస్థలో ఉద్యోగం దొరకడం అదృష్టమని, చిన్న చిన్న కారణాల తో విధులకు గైర్హాజరు కావడం వలన వ్యక్తిగతంగా వేతనాలు కోల్పోవడంతో పాటు ఉత్పత్తి పరంగా సంస్థకు నష్టం వాటిల్లుతుంది. ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండా వారిలో కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కలిపించ వలసినదిగా గౌరవ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. బలరాం, అన్నీ ఏరియాలలో కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగించ వలసినదిగా ఇచ్చిన ఆదేశం మేరకు ఈ కౌన్సిలింగ్ నిర్వహించారు. కంపెనీలో మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ఉత్పాదకతను పెంచుకునే అవకాశం ఉంటుంది. వ్యక్తిగత పనులు, అనారోగ్య సమస్యలు ఉంటే సంబందిత అధికారుల దృష్టికి తీసుకోవస్తే పరిష్కరించే అవకాశం ఉంది. కౌన్సిలింగ్ లో అవగాహన కల్పించడం ద్వారా ఉద్యోగులు డ్యూటీ విలువను గుర్తించి క్రమం తప్పకుండ విధులకు హాజరు కావాలి. అలాగే ఇంటి యజమాని సక్రమంగా డ్యూటీ చేయడానికి కుటుంబ సభ్యులు కూడా తమ వంతు ప్రోత్సాహం అందించాలి. మానవతా దృష్టితో కౌన్సిలింగ్ ద్వారా గైర్హాజరు ఉద్యోగులకు మరో అవకాశం ఇవ్వడం జరుగుతుంది. పదే పదే ఇలాంటి అవకాశాలు రావు, ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకొని చక్కగా డ్యూటీలు చేసుకోవాలి. మరో సారి విధులకు గైర్హాజరు అయితే మాత్రం కఠిన చర్యలు తప్పవని ఇంచార్జ్ జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్ తెలియజేశారు.

అనంతరం ఎస్ ఓ టు జిఎం డి క్యామ్ సుందర్ మాట్లాడుతూ.. గైర్హాజరు ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించడానికి మణుగూరు ఏరియా లో ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపినారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగన్నతులు పొందుతున్న వారిని ఆదర్శంగా తీసుకొని విధులకు సక్రమంగా హాజరు కావాలని, సింగరేణి సంస్థ ఉద్యోగులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు.

ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ మాట్లాడుతూ ఉద్యోగులు గైర్హాజరు కావడం వల్ల కుటుంబం ఆర్థికంగా చాలా నష్ట పోతుందన్నారు. ఉద్యోగులు గైర్హాజరు కాకుండా సక్రమంగా విధులకు హాజరు కావలిసి నదిగా కోరినారు. సింగరేణి సంస్థ ఉద్యోగులందరి కి మంచి వేతనాలతో పాటు సౌకర్యాలు కూడా ఏర్పాటు చెయ్యడం జరిగిందని. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణం రాజు మాట్లాడుతూ సింగరేణి లాంటి ప్రభుత్వ సంస్థలో ఉద్యోగం లభించడం గొప్ప అదృష్టవంతంగా భావించాలి. ఉద్యోగం అనేది మీకు మీ కుటుంటాని కే కాకుండా మీ బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు కూడా ఎంతగానో దోహదపడుతుంది కాబట్టి ఉద్యోగులు గైర్హాజరు కాకుండా సక్రమంగా విధులకు హాజరు కావలిసినదిగా కోరినారు.

ఈ కార్యక్రమల లో డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్ , డిజిఎం (ఐఈ) కే వెంకట్ రావు, డాక్టర్ శేషగిరి, డివై.పిఎం పిబి అవినాష్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణం రాజు , సీనియర్ పర్సనల్ అధికారులు వి రామేశ్వర రావు , ఓంకార్ బాపు , ఆయాగనుల మరియు డిపార్ట్మెంట్ల సంబందిత క్లరికల్ సిబ్బంది పి లక్ష్మణ్ రావు, ఎన్వి రావు, హరినాథ్ ఋషి, ఎం. దిలీప్,రామకృష్ణ, గైర్హాజరు ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## టోరి సూపర్ మందు పై రైతులకు అవగాహన కలిపిస్తున మెదక్ సేల్స్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి

**అక్టోబర్ 29 (సి కె న్యూస్)**మెదక్ జిల్లా చేగుంట మండలం కర్నూల్ పల్లి గ్రామంలో ఐ. ఐ. ఎల్ కంపెనీ నూతనంగా ఉత్పాదన అయిన టోరి సూపర్ మందు ను మెదక్ సేల్స్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి రైతుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ మొక్కజొన్నలో ప్రధాన సమస్యగా ఉన్న గడ్డి జాతి మొక్కలను టోరి సూపర్ మందు ఇతర మందుల కంటే సమర్థవంతంగా నివారిస్తుందని, ఈ మందు పిచికారి చేసిన మూడు రోజుల నుండి కలుపు మొక్కలపై ప్రభావం చూపుతోందని అన్నారు,ఈ మందును నీటిలో మిశ్రమం చేయడం సులభతరమని, ఎకరానికి 600 గ్రాములు మోతాదు వాడవలెను అని సూచించారు. మొక్కజొన్న వేసిన రైతులు కలుపు మొక్కల నివారణకు టోరి సూపర్ ని ఉపయోగించి అధిక దిగుబడులు పొందాలి



అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మధుసూదన్ రెడ్డి, కొమురయ్య, నర్సింలు ,ఎల్లం డీలర్ శ్రీకాంత్, మల్లికార్జున అగ్రో కెమికల్స్ ఫీల్డ్ స్టాప్ మధు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇచ్చిన హామీలను మరిచి ప్రకటన కే పరిమితమైన కాంగ్రెస్ సర్కార్....

- అలవాల రాజా పెరియార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 29,**
భద్రాచలం జగదీష్ కాలనీ నందు ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్పి ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియార్ మాట్లాడుతూ ....కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను ప్రకటనలకే పరిమితం చేస్తూ పేదల జీవితాలతో ఆటలాడుకుంటుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ల మీద ఆధారపడి జీవిస్తున్న వికలాంగులకు, వృద్ధులకు, వితంతువుల కు, ఒంటరి మహిళలకు పెన్షన్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందని, పెంచుతానన్న పెన్షన్లు పెంచకుండా ఉన్న వాటిని సక్రమంగా ఇవ్వకుండా పెన్షన్ బాధితులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదలకు అన్ని రకాల సౌకర్యాలు అందుతాయని ఆశపడ్డ ప్రజలకు నిరాశ మిగిలిందని, చదువుకుంటున్న విద్యార్థులకు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం, గ్యాస్ సబ్సిడీ పడకపోవడం, ఉచిత కరెంటు అందరికీ అందకపోవడం, గతంలో కట్టించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకపోవడం, కార్పొరేషన్ లోన్లు మంజూరు చేయకపోవడం, ఇలా అనేక రకాలు ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతుందని ఆవేదన వ్యక్తం పరిచారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై ప్రేమ ఉంటే ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదలందరిని ఐక్యం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇచ్చిన హామీల అమలకై ప్రజా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల తిరుపతి మాదిగ, మండల సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు మాదిగ, మేడ్చల్ లక్ష్మణ మాదిగ, రత్న మాదిగ,మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి మాదిగ, మరియు వృద్ధులు వితంతువులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నాం.

- జర్నలిస్టుల పై దాడికి పాల్పడ్డ దుర్మార్గులను తక్షణమే గుర్తించి శిక్షించాలి.
- మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టి మీడియా మిత్రులకు రక్షణ కల్పించాలి.
- సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా కౌశిక్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 29,**చర్ల మండలంలో ఇటీవల కాలంలోనే ఇద్దరు జర్నలిస్టుల పై జరిగిన దాడుల పట్ల సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ అట్టి ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మంగళవారం తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలకు ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభం అని పేరొచ్చిందంటే ఆ పేరు ఊరికే రాలేదని అది గాలికి ఊడిపడ్డ పేరు కాదని ఎవరో దయతలిచి ఇచ్చింది అంతకంటే కాదని చరిత్రలో పత్రికలు నిర్వహించి నటువంటి అమోఘమైన, స్లాగనీయ మైనటువంటి, పాత్రవల్ల వచ్చిన గొప్పతనమని ఆ కిర్తే గతంలో పత్రికలు నిర్వహించి నటువంటి పాత్ర సాధించి పెట్టిందని వారు అన్నారు.చరిత్రలో పత్రికలు ప్రజలను చైతన్య పరిచాయని, వాళ్ళను కదిలించి సంఘటిత పరిచాయని, ప్రజలకు మేలు జరిగే పనులలో పత్రికలు మమేకం అయ్యాయని వారు తెలిపారు. అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు మధ్య వారధిగా వుంటూ ప్రజాసమస్యల పరిష్కరం కై తన వంతు కృషి చేసేవాడే విలేకరి అని అన్నారు. అలాంటి గౌరవ బాధ్యతలో ఉన్నటువంటి విలేకరులు చర్ల లో కొనసాగుతున్న గంజాయి మీద, గుడుంబా మీద నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసినటువంటి సమయాల్లో కొంతమంది గుర్తు తెలియని దుండగులు దాడులకు పాల్పడం దుర్మార్గం అని ప్రజాపందా పార్టీ భావిస్తుందని అన్నారు. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తక్షణమే మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సమందిత అధికారులు దాడికి పాల్పడ్డ దుండగులను గుర్తించి తగిన బుద్ధి చెప్పాలని తద్వారా మీడియా మిత్రులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. జర్నలిస్టు మిత్రులని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు.జర్నలిస్టులందరూ ఐక్యమత్యం తో ముందుకు సాగి ఇలాంటి దుర్మార్గులకు కచ్చితంగా బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు.

## కే ఓ సి టిప్పర్ డ్రైవర్ల చర్చలు సఫలం కుదిరిన వేతన ఒప్పందం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,అక్టోబర్ 29,**
ఇల్లందు, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం కోయగూడెం ఓసి నుంచి టిప్పర్ల ద్వారా బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతన ఒప్పందం జరిగింది.
ఈరోజు వేతన ఒప్పందంపై ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చర్చలు జరిగాయి ఈ చర్చలలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ, టిప్పర్ అసోసియేషన్ యాజమాన్యంతో చర్చలు జరిగాయి. ఈ చర్చలలో కార్మికుల వేతనాలు, 550, రూపాయలు ఉండగా 60 రూపాయలు పెంచి 610, రూపాయలు డ్రైవరు రోజు జీతంకు ఒప్పందం కుదిరింది,బేటాలు ట్రిప్ మాములు
షెడ్డు బేటా, కలిపి రోజు జీతం మీద ఇప్పుడు అదనంగా మాస్టర్ కు అన్నీ కలిపి 110 రూపాయలు పెరిగినాయి, గతంలో ఎన్నటి లేని విధంగా కేటసిలో ఈసారి జీతం పెరుగుదల కానివ్వండి ఇతర ఆలయన్స్ కానివ్వండి సమ్మెలు లేకుండా పలుదపాలు చర్చలు లేకుండా మొదటి దశ చర్చల్లోనే ఈ ఒప్పందం మంచి ఒప్పందమని డ్రైవర్లు అభిప్రాయం పనిచేశారు. ఈ చర్చలలో టిప్పర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కోరం సురేందర్, అధ్యక్షులు, ఎన్ నరసింహారావు, బాడీ లారీ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మౌలానా కార్యదర్శి వెంకట్, బాలకృష్ణ రవి మోహన్ యూనియన్ ప్రతినిధులు టియుసిఐ, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మోటార్ వర్కర్ సీనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా నాయకులు రేస్ బోస్ వేముల గురునాథం, డ్రైవర్ యూనియన్ నాయకులు మధార్, చింటూ వీరభద్రం రాజేష్, రాజా, ఈసం చంటి, తదితర డ్రైవర్లు పాల్గొన్నారు

## ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు ఆయుర్వేదిక వైద్య విధాన ప్రాశస్తంపై అవగాహన



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 29,**ప్రపంచానికి మొట్టమొదటిగా ఆయుర్వేదాన్ని,ప్రాచీన వైద్య విధానాన్ని అందించిన వ్యక్తి దివ్య వైద్యుడు ధన్వంతరి జయంతి సందర్భంగా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ 29వ తారీకును జాతీయ ఆయుర్వేద దినోత్సవం గా జరుపుకుంటాము ఈ సందర్భంగా సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆయుష్ విభాగం వైద్యాధికారిణి డాక్టర్ విజయశ్రీ ఆధ్వర్యంలో వైద్య బృందం మంగళవారం టేకులపల్లి లోని ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఆయుర్వేదిక వైద్య విధాన ప్రాశస్తం గురించి అవగాహన కల్పించడం తో పాటు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది 5000 సంవత్సరాల కంటే ముందరే కనుక్కున్న ఈ ఆయుర్వేదిక వైద్య విధానం భారతీయుల అమూల్యమైన సొత్తు అని భారతదేశ సాంప్రదాయ వైద్య విధానాలైన ఆయుర్వేదం, పంచకర్మ, యోగా, ధ్యానం,మసాజ్ ఆక్యుపంచర్ మొదలగు వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని ఈ వైద్య విధానాన్ని అవలంబించి చక్కటి ఆరోగ్య కరమైన జీవితాన్ని పొందాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిశాంత్ కృష్ణవా, ఫార్మసిస్ట్ రజిత, స్వప్న విజయ, భవాని ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామపంచాయతీ ఆఫీసును పరిశీలించిన .డి ఎల్ పి. ప్రతాప్ నాయక్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 29.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీమాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం గ్రామపంచాయతీ అవకతవకలపై . గ్రీవెన్స్ డే లో కలెక్టర్ ఆఫీసులో ఇచ్చిన కంప్లైంట్ ను పరిశీలించడానికి. మరియు గ్రామ సెక్రెటరీ పై ఇచ్చిన ఫిర్యాదు ను విచారణ చేపట్టడానికి జిల్లా అధికారి. డి. ఎల్ .పి. ప్రతాప్ నాయక్ గ్రామపంచాయతీని పరిశీలించి కంప్లైంట్ పై విచారణ జరిపి మీడియాతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సురేష్ రెడ్డి మాజీ సర్పంచులు నరసింహ. వెంకటేశం .జిల్లా నాయకులు బోడ సుదర్శన్. వెంకటాపురం గ్రామస్తులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధి కోసమే మేము నిరంతరం పాటు పడుతామని ఎవరు ఏమి మాట్లాడినా గ్రామ అభివృద్ధి కోసమే ఐక్యమత్యంగా అభివృద్ధి చేసుకుంటామని మాట్లాడినారు .
జిల్లా నాయకులు బోడ సుదర్శన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అర్జున్ సారు జాయినింగ్ అయిన రోజు ఒక రోజు వచ్చినారు. ఇంతవరకు ఏడు నెలలు గడిచిన రాలేదు మరి ఇలాంటి ఆఫీసర్లు ఉంటే గ్రామపంచాయతీ అభివృద్ధి ఎలా ముందుకు సాగుతుంది. పై అధికారులు స్పందించి స్పెషల్ ఆఫీసర్ పైన చర్య తీసుకోవాలని మాట్లాడారు.

# నాకు శత్రువులు ఎవరూ లేరు..డబ్బే నా శత్రువు..





- కసితో సంపాదించుకున్నా కొంత దానం చేస్తా..
- దుప్పట్లు, నిత్యవసర సరుకుల పంపిణీలో వ్యవస్థాపన అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ..

**తల్లాడ అక్టోబర్ 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** నాకు శత్రువులు ఎవరూ లేరు.. డబ్బే నా శత్రువు, ఓ దశలో డబ్బు కోసం అనేక కష్టనష్టాలను అనుభవించా, నేను పడిన కష్టాలను మరెవరు పడకూడదనే ఉద్దేశంతోనే తాను సంపాదించిన దాంట్లో కొంత పేదలకు దానం చేస్తున్నట్లు బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో బహుజన సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్లు, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి అన్ని బాధలు అనుభవించానని, ఉన్నదాంట్లో కొంత సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో వీటిని అందిస్తున్నట్లు వెల్లడించారు. నాకంటే కోట్లు సంపాదించిన వారు చాలామంది ఉన్నారని, కానీ డబ్బే ఎప్పుడు శాశ్వతం కాదన్నారు. సాయం చేసినప్పుడు వారి కళ్ళల్లో కనబడే ప్రేమ, ఆప్యాయత, అనురాగం చిరస్థాయిగా గుర్తుంచుకుంటానని తెలిపారు. తొలుత సంఘసాని హరి ఆధ్వర్యంలో బాలకృష్ణకు మేళ తాళాలు, డప్పు వాయిద్యాల నడుము ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. బాలకృష్ణను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు రుక్మిణి, బోనాసి శ్రీనివాసరావు, తల్లాడ మాజీ జడ్పిటిసి కంచెపోపు వెంకటేశ్వర్లు, గొల్లమందల పద్మ, గ్రామస్తులు ఎలమంద, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రమంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి..



**తల్లాడ అక్టోబర్ 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తల్లాడ మండలం రామానుజవరం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నేత శీలం కోటారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని సెక్రెటరీయట్ లో క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి కోటారెడ్డిని ఆప్యాయంగా హత్తుకొని స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు చర్చించుకున్నారు. రామానుజవరం గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా ఆయన తీర్చిదిద్దిన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఇల్లందు సబ్ జైలును సందర్శించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 29,**
మంగళ వారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఇల్లందు సబ్ జైలును సందర్శించినారు. అనంతరం పలు రికార్డులు తనిఖీ చేసినారు. ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు ,ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తాము అని సందర్భంగా వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు సబ్ జైల్ సూపర్డెంట్ ఎన్. చంద్రశేఖర్, సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్ , సాంబ , దుదియా ,లీగల్ ఎయిడ్ న్యాయవాది కీర్తి కార్తీక్ , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాపురం నుండి చిత్తాపురం వరకు కాల్వ సర్వే చేసిన అధికారులు గ్రామ పెద్దలు.



**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 29.**ముద్దాపురం నుండి చిత్తాపురం వరకు కాలువ సర్వే చేయడం జరిగింది గంగ లోని భావి కుంట వరకు మరియు గంగలోంబాయికుంట నుండి ఊర చెరువు వరకు సర్వే చేయించడం జరిగింది ఐబి వర్క్ ఇన్స్పెక్టర్ కుమార్ రమేష్ మరియు సిబ్బంది ఇందులో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పీసరి వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు కొంతం ఎల్లయ్య గౌడ్ వల్లమల లక్ష్మి నర్సయ్య బడక సతీష్ ఫీల్డ్ అసిస్టెంట్ బోడ విజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది

## సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టేషన్ కంట్రోలర్స్ పదవి విరమణ ..



**సి. కే న్యూస్ ప్రతినిధి , సికింద్రాబాద్ :** 29-10-2024 నాడు రతి ఫైల్ బస్ స్టేషన్ కంట్రోలర్లు ముక్క శ్రీశైలం %జు.200873, ఖ+% డిపో కంట్రోలర్ మరియు దర్శన్ %ఎజఖ% డిపో కంట్రోలర్లు ఎక్సలెంట్ గా సర్వీసు పూర్తిచేసుకుని విశిష్ట సేవలు అందించినందుకు ఘనంగా పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. నిండు నూరేళ్లు ఆయురా ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకుంటున్నామని కంట్రోలర్స్ మరియు ఆర్ బి ఎస్ ,ఎస్ ఎం డి ఎన్ విజయ్ కుమార్ తెలిపారు అదేవిధంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## మూసి ప్రాంతాన్ని స్పెషల్ జోన్ గా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలి...

**జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 29.** మూసి ప్రాంతాన్ని ప్రత్యేక జోన్ గా గుర్తించి నిధులు విడుదల కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ డిమాండ్ చేశారు

మంగళవారం సిపిఎం మండల ఎనిమిదవ మహాసభ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య కూర శ్రీనివాస్ ల అధ్యక్షతన జరిగింది

ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూసి జల కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎన్ని ఎస్టీపీలు పెడతారో ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం మూసి పట్ల మూసి ప్రాంత ప్రజల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న మూసి ప్రాంతాన్ని స్పెషల్ జోన్ గా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించి ఈ ప్రాంత ప్రజలకు మూసి జల కాలుష్యం నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు మూసి విషయంలో ప్రభుత్వం వెంటనే అఖిలపక్షాన్ని పిలవాలని మూసిలో కలుస్తాం చేస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు




అదేవిధంగా బస్వాపూర్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించిందని బస్వాపురం ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారు అనేది ప్రభుత్వం దగ్గర స్పష్టత ఉందా అని ప్రశ్నించారు బస్వాపూర్ ప్రాజెక్టు పనుల పూర్తి కోసం సిపిఎం ఒక్కరోజు దీక్ష చేపట్టబోతుందని తెలిపారు

ఈ మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ ఈర్లపల్లి ముత్యాలు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కలుకూరి రామచందర్ మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి కందడి సత్తిరెడ్డి,గాజుల ఆంజనేయులు,మొగిలిపాక గోపాల్,కొండే కిష్టయ్య, ఏలే కృష్ణ,కలుకూరి ముత్యాలు, కవిడే సురేష్, బుగ్గ చంద్రమౌళి దుబ్బ లింగం, భీమనబోయిన జంగయ్య, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఆపద్బాంధవుడు శ్రీకాంత్



**అక్టోబర్ 29 (సి కె న్యూస్)** చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో చందా యాదగిరి మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ఆదేశాల మేరకులి యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులకు 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ శంకరయ్య బిక్షపతి చౌడం రాజు బి స్వామి, నర్సింలు రాధాకృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులపై దాడులు చేస్తే ప్రతి దాడులు చేయాల్సి వస్తుంది







- నియోజకవర్గ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ
- జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి
- ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 29:** జర్నలిస్టులపై దాడులు చేస్తే ప్రతి దాడులు చేయాల్సి వస్తుందని నియోజకవర్గ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హుజూర్ నగర్ నియోజక వర్గ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట హుజూర్ నగర్ నియోజకవర్గ 6టీవీ రిపోర్టర్ సందీప్ పై హత్యాయత్నానికి నిరసనగా జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ మిత్రులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తు ప్రతినిత్యం సమాజ సేవలో ముందుండి నడుస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయటం హేయమైన చర్య అని దాడులను ప్రభుత్వం అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులపై దాడులు జరిగితే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా 6టీవీ రిపోర్టర్ వెచ్చ సందీప్ పై కత్తులతో హత్యాయత్నం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంటులో జర్నలిస్టుల రక్షణ చట్టంపై తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సిఐ చరమందరాజు లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దొంతగాని రాజరమేష్ , త్రిపురం రమేష్ రెడ్డి, పండ్ల నాగరాజు, వట్టికూటీ మహేష్, జెట్టి తేజస్, దేవరం వెంకట్ రెడ్డి, కాంపాటి సందీప్, వస్కుల జయరాజు, రవీందర్ నాయక్ పాండు నాయక్ తండు నరేష్, పండు వెంకన్న, వి6 నరేష్, కిత రామనాథం, రాంప్రసాద్ గౌడ్, జానీ పాషా, నాగుల్ మీరా, ఆత్మారి వెంకటేష్ ఇట్టుమల్ల రామకృష్ణ, నరేందర్, పెందుర్తి సతీషు, నక్క నరేష్ బండి నాగేశ్వరావు తదితరులు, పాల్గొన్నారు.

# యాదాద్రిలో కార్తీక మాసానికి ప్రత్యేక ఏర్పాట్లు. ఈ వో



**సి కే న్యూస్ ,యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 29..** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాల తరువాత కార్తీక మాసం అంతే ప్రత్యేకం అని ఆలయ ఈవో భాస్కరరావు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కంటే ఈ సారి భక్తులకు వ్రత మండపాల వద్ద అనేక సౌకర్యాలను కల్పిస్తున్నామని వ్రతం వద్దకు దంపతులతో పాటు పిల్లలను అనుమతిస్తామని తెలిపారు. పరమ పవిత్రమైన కార్తీక మాసం శనివారం నుండి ప్రారంభం కానుండడంతో భక్తులు అధిక సంఖ్యలో వ్రతాలు చేసుకోవడం ఆనవాయితీ. అందుకు అనుగుణంగా భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తులకు సరిపడా టాయిలెట్లను అందుబాటులోకి తెస్తామని మరియు వాటిని పరిశుభ్రంగా ఉండేలా సానిటరీ సిబ్బందిని అదనంగా కేటాయిస్తామన్నారు. నిష్ణాతులైన పండితులచే రోజుకు ఆరు బ్యాచులుగా వ్రతాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా టికెట్ల ధరలను పెంచబోమని, సౌకర్యాల విషయంలో కూడా భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా చూసేందుకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. వ్రతాలు చేసుకునే భక్తులకు పార్కింగ్ ఇబ్బంది లేకుండా ప్రత్యేక పార్కింగ్ సదుపాయం మరియు ఇద్దరు సిబ్బందిని నియమించి వారిచే పార్కింగ్ చేసే సదుపాయం కూడా కల్పిస్తామని అన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించి వ్రతాలు ఎక్కువ సంఖ్యలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## భూగర్భ జలాల పై అవగాహన సదస్సు


- జిల్లా అధికారి సతీష్



**అక్టోబర్ 29 (సి కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నాడు భూగర్భ జల శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో చేగుంట మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బంది, ఐకెపి సిబ్బందికి, భూగర్భ జలాల నిర్వహణ వాటి పెంపుదలపై అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం ఎంపీడీవో చిన్నారెడ్డి, భూగర్భ జల శాఖ జిల్లా అధికారి సతీష్ లు మాట్లాడుతూ నీరు మానవ మనుగడకు ఎంతో ముఖ్యమని భూగర్భ జలాలను పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకునే విధంగా చూసుకోవాలని వారు తెలిపారు నీరు వృధా పోకుండా చూసుకోవాలని భూగర్భ జలాలు పెరగాలంటే నీరు భూగర్భంలో వెళ్లే విధంగా చూడాలని వారు సూచించారు, గ్రామాలలో నీరు వృధా పోతే గ్రామపంచాయతీలకు రెండు రకాలుగా నష్టం జరుగుతుందని ఒకటి కరెంట్ బిల్లు ఎక్కువ రావడంతో పాటు రెండవది మోటార్లు తొందరగా పాడవుతాయని నీరు అవసరం లేకపోతే నీరు వృధా పోకుండా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి, భూగర్భ జల శాఖ జిల్లా అధికారి సతీష్, జిల్లా జియోలాజిస్ట్ లావణ్య, ఏపీవో శ్వేత, ఏపిఎం లక్ష్మీనరసమ్మ, ఎంపీఓ ప్రశాంత్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన తండాలను స్పెషల్ ప్యాకేజీ ద్వారా అభివృద్ధి చేయాలి

- రాష్ట్రంలో ఉన్న గిరిజనులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చెయ్యాలి
- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాలోతు నాగు నాయక్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 29** గిరిజన తండాలను స్పెషల్ ప్యాకేజీ ద్వారా అభివృద్ధి చేయాలని రాష్ట్రంలో ఉన్న గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని తెలంగాణ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాలోతు నాగు నాయక్ అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాలోతు నాగు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఒక సంవత్సరం అవుతున్న తరుణంలో గిరిజనులందరూ రాష్ట్ర ప్రభుత్వానికి కట్టుబడి ఉన్నారని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలన్నీ వెంటనే అమలు చేయాలని గిరిజనులకు అండగా ఉండాలని రాష్ట్రంలో ఉన్న గిరిజనుల తండాలకు స్పెషల్ ప్యాకేజీ ద్వారా అభివృద్ధి చేయాలని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని స్థానిక సిమెంట్ పరిశ్రమలలో స్థానికులకే అవకాశం ఇవ్వాలని గిరిజనులపై జరుగుతున్న దాడులన్నీ అరికట్టాలని రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో గిరిజన తండాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గ కేంద్రాలలో ఉన్న గిరిజనతండాలని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాలోతు చింటూ నాయక్ రవీందర్ నాయక్ సైదా నాయక్ నరసింహ నాయక్ రవి నాయక్ రమేష్ నాయక్ కృష్ణ నాయక్ మధు నాయక్ సందీప్ నాయక్ తులసి రామ్ నాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ ని, అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 29,** భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీని కోచ్ జివి రామిరెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి అభినందించారు. మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి వీళ్ళందరూ కూడా మోడెం వంశీని కోచ్ రాం రెడ్డిని దగ్గరుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కల్పించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత వాసి అయిన వంశీ ఇండియాకు బంగారు పతకాలు తీసుకువచ్చినందుకు వంశీని అభినందించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, స్పోర్ట్స్ చైర్మన్ రెడ్డి, భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాస్, భీమవరపు వెంకటరెడ్డి, నవాబు, జివి రామిరెడ్డి, మహంతి వెంకట కృష్ణాజి. భాస్కర్ క్రీడాకారుడు వంశి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో పదవి విరమణ అభినందన సభ



**సి కె న్యూస్ అక్టోబర్ 29 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ గ్రామం మండల పరిషత్ బాలుర పాఠశాల ధర్మసాగర్ లో భారతి పదవీ విరమణ అభినందన సభ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఆ పాఠశాల సహా ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ధర్మసాగర్ ప్రధానోపాధ్యాయులు మురళి మాట్లాడుతూ ఏ ఉపాధ్యాయులైన వారి జీవితంలో పదవి విరమణ అనేది వయసుకే గాని మనసుకు కాదు.విద్యా సేవలో మూడున్నర సంవత్సరాల పాటు దశాబ్దాల పాటు విద్యాసేవలో విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అభినందించారు.విశిష్ట అతిథి ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ 35 సంవత్సరాలపాటు భారతీ విద్యా సేవలో నిమగ్నమై వందలాదిగా విద్యార్థులను తీర్చిదిద్దడమే కాక వారి పుత్రికలను ఉన్నత ఉద్యోగులుగా ఇంజనీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దడం వారి క్రమశిక్షణా జీవితానికి నిదర్శనం అన్నారు.ఈ సమావేశంలో శివసింగ్, రామచంద్ర రెడ్డి, మల్లారెడ్డి అతిథులుగా పాల్గొన్నారు .పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, శిరీషలు సమన్వయం చేశారు .భారతి మేడం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ,వివిధ పాఠశాలలు ఉపాధ్యాయులు విద్యార్థులు , పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి: కాపేడుస్వచ్ఛంద సంస్థ




**సి కె న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** మత్తు పదార్థాల వినియోగం వలన మన గ్రామంలో యువత జీవితాలు చిత్తు అవుతున్నాయని వాటికి దూరంగా ఉండి యువత తమ ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని యశస్విని మాస్ కాలనీ ప్రజలకు తెలియజేయడం జరిగింది మంగళవారం ఉదయం స్థానిక గ్రామ పెద్దలు యూత్ డ్రగ్స్ అనే కార్యక్రమానికి హాజరైనారు మత్తు పదార్థాల వాడకంపై కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా యశస్విని మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని చదువుకోవడానికి తమ పిల్లలను బడికి పంపిస్తున్నారని,అలాంటి చోట వారికి డ్రగ్స్ అలవాటు కావడం. వాటిని ప్రోత్సహించడం లాంటివి జరగడం మంచిది కాదన్నారు ఎవరైనా డ్రగ్స్ విక్రయించిన వాడటానికి ప్రవేశించిన వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్ మరియు వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంత్, వాజేడు మండల యానిమేటర్ కీసరి ప్రసాద్, చెన్నం భాస్కర్ ,పొడెం స్వరూప మాస్ ,కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## యా దాద్రి స్వా మి వారిని దర్శించుకున్నె జిల్లా కలెక్టర్



**సి కే న్యూస్ యాదగిరి గుట్ట (మధు ) అక్టోబర్ 29..**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ హన్నుం తీరా వు దర్శించుకుని ప్రత్యక ప్రజల్లో పాల్గొన్నారు. ఈసందర్భం గా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం.' తీర్థప్ర సాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ నరసింహ మూర్తి. అధికారులు. అర్చకలు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి అందరి జీవితంలో వెలుగులు నింపాలి:

- అశ్వాపురం మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి.







**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం, అక్టోబర్ 29,**అశ్వాపురం మండలం మొండికుంటలో మంగళవారం దీపావళి టపాసుల దుకాణం ప్రారంభోత్సవం సందర్భంగా మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... అందరి జీవితంలో క్రాంతులు నింపే దీపావళి.. శ్రీరామ యుగ కాలం నుండి నరకాసురుని వధించడం కోసం ప్రజలు టపాసులు కాల్చి సుఖ సంతోషాలతో ఉండాలని ఆచార సంప్రదాయమే దీపావళి టపాసులు కాల్చడం. అందుకే ప్రతి ఒక్కరు శాస్త్రసంప్రదాయ పద్ధతులు అవలంబించి టపాసులు కాల్చాలని కోరారు. అదేవిధంగా మొండికుంట లోని అయ్యప్ప క్రాకర్స్ వారు ఎమ్మార్పీ కంటే అతి తక్కువ ధరలకే టపాసులు ఇస్తున్నారనిలి వారి వ్యాపార అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,,, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్,, మాజీ ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, యువజన నాయకుడు పర్వత నరేష్, ఆవుల రవి పిఎసిఎస్ డైరెక్టర్ కసరాబాధ సందీప్, పాటి మన్మధ రెడ్డి, బచ్చు రమణ, పూరమ కృష్ణ, కృష్ణమాచారి, సామకూరి వెంకన్న, మామిడి శ్రీనివాస్, కసర బాధ సంతోష్, గౌడ సంఘ జిల్లా అధ్యక్షుడు గంగరాజు గౌడ్, లింగమల్లు, గద్దల ఏడుకొండలు, వీరన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబురాలు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 29,**
బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. తొలుత దీపాలు వెలిగించి పసుపు, కుంకుమ, పూల తో సంప్రదాయ రీతిలో పూజ నిర్వహించారు. విద్యార్థులందరూ క్రాకర్స్ కాల్చి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. హెచ్.ఎం, ఎం. జ్యోతిరాణి, సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీచర్లు పద్మ, నీరజా షారోన్,ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ఏం.డి.ఏం వర్కర్లు సరోజా, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులకు మేలు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం: ప్రత్తిపాటి

- ధన్వంతరి స్వామి జయంతి మహోత్సవాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి, చదలవాడ



**చిలకలూరిపేట: సికె న్యూస్ ప్రతినిధి**రాష్ట్రంలో నాయీబ్రాహ్మణుల సంక్షేమం చూసి వారికి మేలు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశమే అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సమాజానికి ఎంతో చేస్తున్నా వెనకబాటుకి గురి అవుతున్న వారి అభ్యున్నతి కోసం తెలుగుదేశం ప్రస్తుత, గత ప్రభుత్వాల్లో కూడా అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇటీవల కూడా ఆలయాల పాలకమండళ్ల సభ్యుల్లో నాయిబ్రాహ్మణులు ఒకరికి అవకాశం కల్పించాలనే జీవో ఇవ్వడమే అందుకు నిదర్శనం అన్నారు. చిలకలూరిపేట జంపని భాస్కర్‌రావు కల్యాణ మండపంలో మంగళవారం నాయీబ్రాహ్మణుల ఆధ్వర్యంలో వైద్యనారాయణ శ్రీ భగవాన్ ధన్వంతరి స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. వారిద్దరిని శాలువాలతో సత్కరించి ధన్వంతరి స్వామి చిత్రపటాలను బహూకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలుగుదేశం పార్టీ గెలుపులో నాయీబ్రాహ్మణులు కీలకపాత్ర పోషించారన్నారు. వైద్యం ఇంతగా అభివృద్ధి చెందని రోజుల్లో ధన్వంతరి స్వామి నాటువైద్యం, ఆయుర్వేదం కీలకపాత్ర పోషించాయన్నారు. ఎంతోమందికి మార్గదర్శకులుగా నిలిచిన ధన్వంతరి స్వామి జయంతి మహోత్సవాలు జరుపుకోవడంచాలా గర్వకారణమన్నారు. ఎందుకంటే అటువంటి చరిత్ర కలిగిన వారు, అటువంటి వైద్యాన్ని ఆనాడు పాతకాలం రోజుల్లో అందించినవారిని మనం గుర్తుచేసుకోవడం చాలా గర్వకారణమని, అటువంటివారిని గుర్తుచేసుకోవాలి, భవిష్యత్తులో కూడా ఇటువంటి మహనీయులను ప్రస్తుత సమాజానికి కూడా తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తిరిగి ఆరోజుల్లోకి వెళ్తున్నామని, నాటువైద్యం, ఆయుర్వేదానికి కూడా ప్రాధాన్యత ప్రాముఖ్యత రోజురోజుకీ పెరుగుతుందన్నారు. చిలకలూరిపేట నాయీ బ్రాహ్మణులు ఎప్పుడూ తనతోనే ఉన్నారని, దాంట్లో ఎటువంటి సందేహం లేదన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నాయీబ్రాహ్మణులకు తనతోపాటు తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం అండగా ఉంటామన్నారు

## ఆపదలో ఉన్నవారికి చికిత్స కొరకు ఆర్థిక సహాయాన్ని %హా.వా.జ% ద్వారా వేను వెంటేనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అదేజేస్తున్న ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట: సికె న్యూస్ ప్రతినిధి** పట్టణానికి చెందిన షేక్ నాగూర్ సుభానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన %హా.వా.జ% ని మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అందించడం జరిగింది. చిలకలూరిపేట పట్టణానికి చెందిన షేక్ నాగూర్ సుభానికి %హా.వా.జ% ద్వారా 8,11,200 రూపాయలు అదించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, అత్యవర కారణాలతో ఆసుపత్రి లో చేరి ఫీజులు చెల్లించలేని నిరుపేదలను ఆదుకునే నిమిత్తం ఈ %హా.వా.జ% లను అందించటం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షులు ఆరె మల్లిఖార్జునరావు, పార్టీ నాయకులు ఆల్ల రత్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో ఘనంగా ఆయుధపూజ.

తిరుపతి నగరపాలక సంస్థ.





**తిరుపతి సికె న్యూస్ ప్రతినిధి** :తిరుపతి నగరపాలక సంస్థలో మంగళవారం సాయంత్రం ఆయుధపూజ ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని అమ్మవారికి, నగరపాలక సంస్థ వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ వాహనాలను జాగ్రత్తగా నడపాలని, అందరూ ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని అన్నారు. ఈ ఆయుధపూజ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, మేనేజర్ హసీమ్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

# ఎర్రుపాలెం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు......

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- దీపావళి నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం
- ఎర్రుపాలెం మండలంలో సి.ఆర్.ఆర్ నిధులతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి



**సికె న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం, అక్టోబర్ -29:**అభివృద్ధిలో ఎర్రుపాలెం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.
మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఎర్రుపాలెం మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ములుగుమాడు గ్రామంలో 270.15 లక్షలతో ములుగుమాడు నుండి నాగవరప్పాడు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, లక్ష్మీపురం గ్రామంలో 2 కోట్ల 30 లక్షలతో మామునూరు నుండి బుచ్చిరెడ్డిపాలెం (వయా లక్ష్మీపురం) వరకు నిర్మించతల పెట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, రాజులదేవరపాడు గ్రామంలో 90 లక్షలతో మామునూరు నుండి రాజుల దేవరపాడు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, చొప్పకట్లపాలెం గ్రామంలో 3 కోట్ల 40 లక్షలతో చొప్పకట్ల పాలెం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
చొప్పకట్లపాలెం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఎర్రుపాలెం మండలం తనకు చాలా ఇష్టమని, ప్రతి సందర్భంలో తాము ఉన్నామని అండగా నిలిచారని, ఈ మండలం సంపూర్ణంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు.
ఎర్రుపాలెం మండలంలో రైతులు, రైతు కూలీలు, విద్యావంతులు, విదేశాలలో సెటిల్ అయిన వారు కూడా ఉన్నారని, అందరూ కలిసి ఉమ్మడి కుటుంబంలో అభివృద్ధి చెందాలని తన తాపత్రయమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎర్రుపాలెం అభివృద్ధికి కృషి చేస్తున్నానని, మధిర నుంచి ఎర్రుపాలెం కలిపే రోడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి, మంజూరు చేసిన రోడ్లు, మంచి నీటి పథకం, కట్టలేరు ప్రాజెక్టు ఆధునీకరణ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు
మారుమూలగా ఉన్న భవానిపురం , సత్యనారాయణ పురం, కాచారం వంటి గ్రామాలలో కూడా రోడ్లు వేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించడం ఇబ్బందిగా ఉండేదని, ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ మార్చి నెల నుండి ఒకటో తారీకు జీతం ఇవ్వడం ప్రారంభించా మని అన్నారు.
చేయూత, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ 18 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేశామని అన్నారు. దీపావళి సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల క్రింద నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇండ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు.
పేదలకు ముందస్తుగా ఇండ్లు కేటాయించేందుకు గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపడతామని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి 40 వేల ఉద్యోగాలు భర్తీ చేసామని, ఎటువంటి లీకేజీలు లేకుండా గ్రూప్ 1, డీఎస్సి వంటి పరీక్షలు నిర్వహించామని అన్నారు. త్వరలో మరో 6 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు.
గతంలో ఇచ్చిన వడ్డీ లేని రుణాలు పునరుద్ధరించి, సంవత్సరానికి మహిళలకు 20వేల కోట్ల రూపాయల రుణాలు అందిస్తున్నామని అన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తామని, ఈరోజే ఇందిరా మహిళా డెయిరీ లోగో ను సైతం ఆవిష్కరించుకున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, కల్లూరు ఆర్డీఓ. ఎల్. రాజేందర్ గౌడ్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో యుద్ధ ప్రాతిపదికన మమిళ్ల చెరువు కట్ట మరమ్మత్తు పనులు





**యాసంగి పంటకు నీరు అందేలా పనులను పూర్తి చేస్తాం**
**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి**

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 29:**యాసంగి పంటకు నీరు అందేలా నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన మామిళ్ళ చెరువు కట్ట మరమత్తు పనులను పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా
కురిసిన వర్షానికి మఠంపల్లి మండల కేంద్రంలోని మామిళ్ళ చెరువు కట్ట పెద్ద పెద్ద గండ్లు పడడంతో చెరువు కట్ట మరమ్మత్తుల కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోటి 89 లక్షలు మంజూరు అయ్యాయని ఇదివరకే పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందని కిషోర్ రెడ్డి అన్నారు. దానిలో భాగంగానే చెరువు కట్ట మరమ్మత్తు
పనులను ప్రారంభించి. కొద్ది కాలమైనా ఈ మధ్యకాలంలో మరల కురిసిన వర్షాల కారణంగా కొంత అంతరాయం కలిగిందని తిరిగి మరల పనులను వేగవంతం చేశామని కొంచెం లేట్ అయిన నాణ్యతగా పనులు చేస్తూ రైతులకు అతికొద్ది రోజుల్లో అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా పనులు ముమ్మరంగా చేయడం జరుగుతుందని ముందుగా తూములను పకడ్బందీగా రానున్న తరాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంజనీర్ల పర్యవేక్షణలో కట్టను కూడా వెడల్పుగా చేస్తూ కట్టమీద వెళ్లే రైతులకు వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికంటి బుచ్చయ్య, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు తవిడబోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నే వెంకటేశ్వర్లు, మల్లికంటి బుచ్చయ్య, చింతల వీరబాబు,చప్పర నరసింహారావు ,తుమ్మా దిలీప్ రెడ్డి, పొట్టా బాబు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 29.**యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో దానం కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్పర్సన్ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. మల్లాపురం చుట్టు పక్కన గ్రామాల రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో యాదగిరి గుట్ట %ూూాజూ% చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి. మార్కెట్ కమిటి డైరెక్టర్ పుచ్చల జహంగీర్.. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో ఎమ్మెన్నార్ యువసేన



పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో రక్తదానం చేసిన ఎమ్మెన్నార్ యూత్ సభ్యులు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 29**
సమాజ సేవలో ఎంఎన్ఆర్ యువసేన సభ్యులు ముందంజలో ఉంటారని మండల మైనార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ అన్నారు . పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాఖం నరసింహారావు ఆదేశాల మేరకు మఠంపల్లి పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎమ్మెన్నార్ యువసేన యూత్ సభ్యులు.తలసేమియా తో బాధ పడే పిల్లలకు రక్తదానం చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ వారిని అభినందించి మోమెంటో కూడా ఇవ్వడం జరిగింది.
ఇట్టి రక్తదాన శిబిరం కార్యక్రమంలో మండల మైనార్టీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి.అక్బర్, ఎస్.కె నసీర్ జి,లక్ష్మణ్,మగ్బుల్, మహిమూద్, నరసింహారెడ్డి, మరియు ఎమ్మెన్నార్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# పెద్ద బాంబ్ పేల్చిన స్టార్ హీరో మాజీ ప్రియురాలు



సల్మాన్ ఖాన్ మాజీ ప్రేయసి, నటి సోమీ అలీ ఇటీవల వరుస కామెంట్లతో మీడియా హెడ్ లైన్స్ లో సంచలనంగా మారుతున్నారు. ఓవైపు గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హీరో సల్మాన్ పై హత్యా బెదిరింపులకు పాల్పడుతుంటే సోమీ అలీ ఆ ఇద్దరి పైనా సంచలన ప్రకటనలు చేస్తూ సల్మాన్ కి ఇబ్బందికరంగా మారుతోంది. ఇంతకుముందు సల్మాన్ ను హత్య చేయాలనుకోవడం సరైన ఆలోచన కాదని గ్యాంగ్ స్టర్ కి నీతులు చెప్పబోయింది. కానీ దానిని ఎవరూ వినలేదు.ఒక న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో సోమీ అలీ %–%కృష్ణ జింక వేట– హత్య కేసు%–% కొనసాగుతున్నప్పుడు సల్మాన్‌తో చర్చించినట్లు పేర్కొంది. బిష్ణోయ్ కమ్యూనిటీకి కృష్ణజింక అంటే ఎంతటి ప్రాముఖ్యత కలిగి ఉన్నదో సల్మాన్ ఖాన్‌కు తెలియదని సోమీ వకాల్తా పుచ్చుకుంది. తనకు తెలియని దాని గురించి అతడు ఎందుకు క్షమాపణ చెప్పాలి? అది అనుకోకుండా.. ఏదో జరిగిపోయింది... దానికి క్షమాపణ చెప్పమని బలవంతం చేయడమేమిటో అర్థం కాదు.. అని సోమీ అనడం ఆశ్చర్యపరుస్తోంది. ఇది అహం గురించి కాదు. అతడు (సల్మాన్) చాలా అహంకారి అని కొందరు.. అతడికి మంచి పేరు ఉందని మరికొందరు ప్రజలు అంటున్నారు. ఈరోజు అతడితో గానీ, అతడి కుటుంబంతో గానీ నాకు ఎలాంటి సంబంధం లేదు. బాలీవుడ్ లేదా హాలీవుడ్‌లో ఎవరినీ హత్య చేయకూడదనుకుంటున్నాను. హింస ఎప్పటికీ సమాధానం కాదు! అని సోమీ అలీ అన్నారు. 1998లో జరిగిన సంఘటన గురించి సోమీ అలీ మాట్లాడుతూ..%––%ఆ ఘటనలో కృష్ణ జింక ప్రాముఖ్యత గురించి, సల్మాన్‌కు తెలియదని బిష్ణోయ్ సమాజం అర్థం చేసుకోవాలి. తనకు దాని గురించి తెలియదని, అస్సలు ఐడియా లేదని అతడు నాతో చెప్పాడు. సల్మాన్‌కు తెలియదని నేను మీకు హామీ ఇస్తున్నాను%––% అని అన్నారు. నాటి రోజుల్లో ఔట్‌డోర్ షూటింగ్‌ల్లో సల్మాన్‌తో కలిసి చాలాసార్లు వేటాడాను అని కూడా సోమీ అలీ పేర్కొన్నారు. అయితే అతడు వేటకు తనను రావొద్దని అన్నాడట. నువ్వు కావాలని బిగ్గరగా వేటాడతావు.. జంతువులు పారిపోతాయి – అని అతడు నన్ను తీసుకుని వెళ్లలేదు. నాకు ఇది ఒక క్రీడగా వేటాడటం ఇష్టం లేదు. ఒకసారి కూడా నేను వెళ్ళలేదు.. అతడు ఆ తర్వాత జంతువులను పట్టుకోవడం ముగించాడు! అని తెలిపారు. అయితే సల్మాన్ ఖాన్ కి నిరంతరం జంతువులను వేటాడే అలవాటు ఉందని సోమీ అలీ బహిరంగ ప్రకటన చేసింది.

ఇది ఈ సందర్భంలో కొత్త వివాదాన్ని రేకెత్తించింది. సల్మాన్ ఒక కృష్ణ జింకను చంపలేదు.. ఇంకా చాలా జంతువలను చంపాడని సోమీ చెబుతోందా? అంటూ నెటిజనులు సందేహాలు లేవనెత్తుతున్నారు. ఇది అటవీ చట్టాల ప్రకారం చాలా పెద్ద నేరం.. ! అని కూడా విశ్లేషిస్తున్నారు. సోమీ తన మాజీకి మేలు చేయబోయి కీడు తలపెడుతోందని కూడా విశ్లేషిస్తున్నారు.



**కరిష్మా శర్మ యొక్క పూజ్యమైన క్లిక్‌లు**



**సోనాక్షి సిన్హా డ్రెస్ మీరు స్టైలిష్ లుక్ కలలు కంటారు**

# ఇటు వీరమల్లు..అటు ఓజీ..కానీ ఒకేసారి కాదు!



ఇటు వీరమల్లు..అటు ఓజీ..కానీ ఒకేసారి కాదు! ఇటు 'హరి హర వీరమల్లు'.. అటు 'ఓజీ' షూటింగ్ ఏక కాలంలో జరుగుతున్నాయా? రెండు చిత్ర యూనిట్ లు పరుగులు పెట్టి పనిచేస్తున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. ప్రస్తుతానికి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయం నుంచి రిలీవ్ అయ్యారు. మొన్నటివరకూ తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారం లో పవన్ బిజీగా ఉన్నారు. వైకాపా పార్టీ తీరును ఎండగట్టే పనిలో బిజీ అయ్యారు. ఇప్పుడా వ్యవహారం ఓ కొలిక్కి రావడంతో పవన్ రిలాక్స్ అవుతున్నారు. దీంతో ఆయన యధావిధిగా మళ్లీ షూటింగ్ కి హాజరవుతున్నారు. ముందుగా డేట్లు ఇచ్చిన ప్రకారం 'హరిహర వీరమల్లు' షూటింగ్ కే హాజరవుతున్నారు. తాడేపల్లి సమీపంలో ప్రత్యేకంగా వీరమల్లు సెట్లు వేసి షూటింగ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. లడ్డు వ్యవహారానికి ముందు ఓ షెడ్యూల్ పూర్తి చేసారు. తాజాగా కొత్త షెడ్యూల్ కూడా అదే సెట్ లో ప్రారంభం అవ్వడంతో షూట్ కి వెళ్తున్నారు. పవన్ డేట్లు ఇవ్వడమే మహాభాగ్యంగా భావించిన మేకర్స్ ఏమాత్రం సమయం వృద్ధా చేయకుండా చకచకా చిత్రీకరణ పూర్తి చేసే పనిలో ఉన్నారు. వీరమల్లు షూటింగ్ కి సంబంధించి పవన్ కళ్యాణ్ మరికొన్ని రోజులు సెట్స్ కి హాజరైతే ఆయన అక్కడ నుంచి రివీల్ అవుతారు. అటుపై వెంటనే ఓజీ షూట్ లో పాల్గొంటారు. ఈ లోగా 'ఓజీ' టీమ్ మిగతా సన్నివేశాల చిత్రీకరణపై దృష్టి పెట్టి పనిచేస్తోంది. పవన్ వచ్చిన దగ్గర నుంచి కేవలం ఆయనపైనే షూట్ ఉంటుంది. 'ఓజీ' కి సంబంధించి కొన్ని నైట్ సన్నివేశాలు కూడా ఉన్నాయట. దీనిలో భాగంగా పవన్ నైట్ కూడా షూటింగ్ కి హాజరు కావాల్సి ఉంది. ఎలా లేదన్నా? డిసెంబర్ ముగింపు కల్లా ఈ రెండు సినిమాల షూటింగ్ పూర్తవుతుంది. అటుపై పవన్ 2025 లో 'ఉస్తాద్ భగత్ సింగ్' కి డేట్లు కేటాయించే అవకాశం ఉంటుంది. 'ఓజీ'..'వీరమల్లు' చిత్రాలు వచ్చే ఏడాది రిలీజ్ అవుతాయి.